Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మహ్మద్ షఫీ అహ్మద్

గురువారం, 26 సెప్టెంబర్ 2024 విజయవాడ సంపుటి: 01 - సంచిక : 102 పేజీలు : 12 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



హైదరాబాద్‌లో భారీ వర్షం

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

## లడ్డు వివాదం.. మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం



**అమరావతి-సూర్య వాస్తవం:** తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు చంద్రబాబు భంగం కలిగించారని.. ఆయన చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో పూజలు నిర్వహించాలని మాజీ సీఎం జగన్ పిలుపునిచ్చారు. "తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను,

- మిగతా 2లో..

## జమ్మూకాశ్మీర్ ప్రజాస్వామ్య వేడుకకు 15 దేశాల దౌత్యవేత్తలు



**శ్రీనగర్-సూర్య వాస్తవం:** జమ్మూకాశ్మీర్‌లో దాదాపు పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి అసెంబ్లీ ఎన్నికలను తిలకించడానికి ఏకంగా 15 దేశాల దౌత్యవేత్తలు బుధవారం జమ్మూకాశ్మీర్‌కు తరలివచ్చారు. అమెరికా, నార్వే, ఫిలిప్పీన్స్,

- మిగతా 2లో..

## అమెరికా ఆధిపత్యం కోసమే క్వాడ్ : చైనా



**బీజింగ్-సూర్య వాస్తవం:** చైనాను అదుపు చేయడానికి, అమెరికా ఆధిపత్యాన్ని శాశ్వతం చేసేందుకు క్వాడ్‌ను ఒక సాధనంగా ఉపయోగించుకుంటోందని చైనా విమర్శించింది. ఈ ప్రాంతానికి వెలుపల ఉన్న కొన్ని దేశాలు ప్రత్యేక సర్కిల్స్‌గా ఏర్పడి చైనా అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం

- మిగతా 2లో..

# ముఖ్యమంత్రి సహాయనిధికి.. రూ.400 కోట్లు ఓ చరిత్ర

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



**విజయవాడ-సూర్య వాస్తవం**

వరద సమయంలో విపత్తు నుండి చాలా తక్కువ సమయంలో బయటపడగలిగామని, సిఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బుధవారం విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్పూర్తితో ముందుకెళ్లామన్నారు. పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగామన్నారు. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మరోవైపు బుడమేరు నీరు పోటెత్తిందని, అధికార యంత్రాంగంతోపాటు తాను కూడా స్వయంగా బురదలో దిగానని చెప్పారు. తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగామని, సిఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర అని చంద్రబాబు వెల్లడించారు. సోమవారం నాటికి పూర్తి స్థాయిలో వరద అంచనా పూర్తి కావాలి. ఇప్పటికే ప్రజలకు వరద నష్టం అందించడం ఆలస్యం అయింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా ప్రభుత్వం ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విపత్తుల వచ్చిన సమయంలో మానవతా విలువలు తో పనిచేసాం. మాటలు లో చెప్పడం కాకుండా విపత్తు సమయంలో నాలుగు లక్షల మంది కి ప్రభుత్వం సహాయం చేసింది. 602 కోట్ల రూపాయిలు నష్టపరిహారం ప్రజలకు ప్రభుత్వం అందించింది. నాకు తెలిసిన తర్వాత ఇటువంటి విపత్తు చూడలేదని అన్నారు. గత ప్రభుత్వంలో ఎటువంటి పనులు

- మిగతా 2లో..

## సూపర్ సిక్స్ అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి - వైఎస్ షర్మిలా రెడ్డి



**విజయవాడ-సూర్య వాస్తవం**

కూటమి ప్రభుత్వం సైతం విశ్వసనీయత కోల్పోతుంది. సూపర్ సిక్స్ ఎప్పటి నుంచి అమలు చేస్తారు.. శ్వేత పత్రం విడుదల చేయండని ఏపిసిసి ఛీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నాడు జరిగిన థాలి బజావ్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. షర్మిల మాట్లాడుతూ ఇవ్వాళ రాష్ట్ర వ్యాప్తంగా థాలి బజావ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాం. పల్లెం,గంటే తో నిరసన చేపట్టాం. ఇది చంద్రబాబు కి వినపడాలని మా ఉద్దేశ్యమని అన్నారు. ఇది మంచి ప్రభుత్వమట. ఊరూరా ప్రచారం చేసుకుంటున్నారు. ఇది ఎట్లా మంచి ప్రభుత్వం అవుతుందో బాబు సమాధానం చెప్పాలి. సూపర్ సిక్స్ లో భాగంగా 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అన్నారు. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు అన్నమాట. ఈ 100 రోజుల ప్రణాళికలో ఉద్యోగాల కల్పన మీద మీ ప్లాన్స్ ఇవి లేవు. ప్రభుత్వ పరంగా 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎలా నింపుతారో ప్రణాళికలు లేవు. అన్నదాత సుఖీభవ ఈ ఏడాది ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. 20 వేలు ఇస్తామని చెప్పిన హామీ

- మిగతా 2లో..

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వం

- అసలు చర్చే లేని అంశంపై వైసీపీ దుష్ప్రచారం
- తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయి
- గత వైసీపీ పాలనలో వెనుకబడిన ఏపీని ముందుకు తీసుకెళ్తాం
- విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- విశాఖలో మీడియాతో మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం-సూర్య వాస్తవం:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చర్చే లేదని.. వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. చేశారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వబోమని స్పష్టం చేశారు. విశాఖ నోవాటెల్ లో సీఐఐ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సదస్సు అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఐదేళ్ల తర్వాత ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు అనేకమంది పారిశ్రామికవేత్తలు, అందుకు కావాల్సిన ఫైనాన్షియర్స్, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా సమ్మిట్ ఏర్పాటుచేసుకోవడం జరిగింది. భవిష్యత్ లో విశాఖకు ఏం చేయాలి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో పాటు భోగాపురానికి రోడ్డు, మెట్రో కనెక్టివిటీపై చర్చించడం జరిగింది. అభివృద్ధి వికేంద్రీకరణ భాగంలో ఒక్కో జిల్లాకు ఒక్కో ఫోకస్ ఏరియా గతంలోనే టీడీపీ ప్రభుత్వం రూపొందించింది. గతంలోనే అనేక పెట్టుబడులు వచ్చాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో స్పీడ్ బ్రేకర్ లా అవి ఆగిపోయాయి. వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు ఏం చేయాలనే అంశాలపై కూడా చర్చించడం జరిగింది.గత వైసీపీ పాలనలో వెనుకబడిన ఏపీని ముందుకు

- మిగతా 2లో..

## తిరుమల లడ్డూ కల్తీ నిజమే.!



- బోర్డు గురించి జగన్‌కు చెప్పినా వినలేదు
- మాజీ సీఎస్, టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం
- ల్యాబ్ రిపోర్ట్‌తో వెలుగు చూసింది
- నిర్ధారించుకోవడానికి సీఎంకు సమయం పట్టి ఉంటుందని వ్యాఖ్య
- సిట్ విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి..

- మిగతా 2లో..

## మహనీయుడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి



**అమరావతి-సూర్య వాస్తవం:** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ జీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎం పి దగ్గుబాటి పురంధేశ్వరి హాజరై

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## 'హైడ్రా' పేరుతో ప్రభుత్వం హైడ్రామాలు చేస్తోంది: కేటీఆర్

**హైదరాబాద్-సూర్య వాస్తవం**



హైడ్రా' పేరుతో ప్రభుత్వం హైడ్రామాలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కూకట్‌పల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను నగర ప్రజలంతా నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతి పాటు

- మిగతా 2లో..

## సానుకూల మార్పు కోసం ఓటు వేయండి

### మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టు వేదికగా రాష్ట్రంలో సానుకూల మార్పుకోసం ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. 'ఈరోజు రెండో దశలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు తమ ప్రజాస్వామిక హక్కుల సాధన కోసం పెద్ద సంఖ్యలో తరలిచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

- మిగతా 2లో..

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


# తిరుమల లడ్డూ కల్తీ నిజమే.!

(మొదటి పేజీ తరువాయి)

**తిరుపతి-సూర్య వాస్తవం**

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందనే విషయాన్ని తాను పూర్తిగా నమ్ముతానని ఏపీ మాజీ సీఎస్, టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. పక్కా ఆధారాలతో, ల్యాబ్ రిపోర్ట్ తో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన తర్వాత... అందులో నిజం ఎంత ఉందో అనే దానిపై సుదీర్ఘంగా చర్చించి నిర్ధారించుకోవడానికి ముఖ్యమంత్రికి కొంత సమయం పట్టి ఉంటుందని... అందుకే లడ్డూ కల్తీపై ఆయన ప్రకటన చేయడం కొంత ఆలస్యమై ఉంటుందని చెప్పారు. ఓ యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక పవిత్రమైన హైందవ క్షేత్రంపై కుట్ర ప్రకారం ఏమైనా చేశారా? లేదా కొంత డబ్బును వెనకేసుకోవడానికి (అవినీతి) చేసిన ప్రయత్నమా? అనేది తనకు తెలియదని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. తాను సీఎస్ గా ఉన్న సమయంలో టీటీడీ బోర్డులోకి పెద్ద సంఖ్యలో సభ్యులను తీసుకున్నారని... ఇది కరెక్ట్ కాదని సీఎం జగన్ కు చెప్పానని, ఆయన వినలేదని ఎల్వీ తెలిపారు. బోర్డు సభ్యులకు హిందూ ధర్మం గురించి తెలియదని, వారు వారి పనులతో బిజీగా ఉంటారని చెప్పారు. బోర్డు మీటింగులకు ఇలా వచ్చి అలా వెళ్లిపోతుంటారని అన్నారు. బోర్డు సభ్యులు ఎక్కువైతే ఉపయోగం కంటే ఇబ్బందులే ఎక్కువని చెప్పారు. బోర్డు మీటింగులకు హాల్ సరిపోదని... పెద్ద ఆడిటోరియం కావాల్సి ఉంటుందని అన్నారు. ఈవో మెత్తగా ఉంటే... బోర్డు సభ్యులు ఒత్తిడికి గురి చేసి ఈవోను ఆటాడించే అవకాశం ఉందని చెప్పారు. తిరుమలలో అన్యమత ప్రచారం జరిగిందని... అన్యమతానికి చెందిన పాంప్లెట్స్ కూడా దొరికాయని తెలిపారు. టీటీడీ ఉద్యోగుల్లో కొందరి పేర్లు రికార్డుల్లో హిందువులుగానే ఉంటాయని... కానీ తర్వాతి రోజుల్లో వారు అన్యమతం స్వీకరించి ఉంటారని చెప్పారు. శ్రీశైలంలో కూడా తాను ఇలాంటివి చూశానని తెలిపారు. మతం మారిన వారికి హిందూ ధర్మంపై విశ్వాసం ఉండదని చెప్పారు. తిరుమల లడ్డూ అపవిత్రంపై తాను కూడా ప్రాయశ్చిత్తాన్ని పాటిస్తున్నానని ఎల్వీ చెప్పారు. జూబ్లీహిల్స్ లోని వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని... జరిగిన తప్పుకు క్షమించాలని స్వామిని కోరుకున్నానని తెలిపారు.

## సూపర్ సిక్స్ అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అటకెక్కినట్లె ఉంది. ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో పడిన వర్షాలకు 7 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. కానీ చంద్రబాబు కేవలం 2 లక్షల ఎకరాలకు పరిహారం అంటున్నారు. పరిహారం మీద కోత పెట్టిన ప్రభుత్వాన్ని ముంచే ప్రభుత్వం అనారా.. రాష్ట్రంలో రైతుల కష్టాలు కనిపించడం లేదా ? వరదలో సర్వం కోల్పోతే కేవలం 4 లక్షల మందికి పరిహారం ఇస్తారా ? ఇదే ముంచే ప్రభుత్వం కాకపోతే మరేంటని అన్నారు. ప్రధాని మోడీకి రాష్ట్రం పై చిన్నచూపు వుంది. ఇక్కడ వరదల్లో సర్వం కోల్పోతే రైల్ నీర్ కూడా ఇవ్వలేదు. ఏడాదికి 6 వేల కోట్ల ఆదాయం రైల్వే శాఖ తీసుకుంటుంది. ఇదేనా మోడీకి రాష్ట్రం మీద ప్రేమ రాష్ట్రాన్ని మోసం చేసిన బీజేపీ తో ఎందుకు కూటమి కట్టారో బాబు సమాధానం చెప్పాలి. తల్లికి వందనం పథకం అమలు లేదు. ఎంతమంది బిడ్డలు అంటే అందరికీ 15 వేలు ఇస్తాం అన్నారు. గత ప్రభుత్వం ఒక బిడ్డకు ఇచ్చారు. ఈ ప్రభుత్వం కనీసం ఒక్క బిడ్డకు కూడా ఇవ్వలేదు. గత ప్రభుత్వం ముంచిన ప్రభుత్వం కాబట్టే...ఈ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారు. ఈ ప్రభుత్వం కూడా ముంచే ప్రభుత్వం అని ప్రజలు అంటున్నారు. మహాశక్తి పథకం కింద ఇచ్చే 15 వందలు ఎక్కడ .. కోటి మంది మహిళలకు ఎప్పుడు పథకం వర్తింప జేస్తారని అన్నారు. బాబు సర్కార్ మీద కూడా జనాలు విశ్వసనీయత కోల్పోతున్నారు. గతంలో జగన్ సర్కార్ విశ్వసనీయత కోల్పోయింది. చంద్రబాబు ను డిమాండ్ చేస్తున్నాం. మీది మంచి ప్రభుత్వం అయితే.... సూపర్ సిక్స్ అమలు చేయండి. భాద్యతలను విజయలుగా చెప్పుకోవడం మానండి. ప్రభుత్వానికి నిధులు కొరత అని చెప్పడం మానండి . ఎన్నికలకు ముందే రాష్ట్రం 11 లక్షల కోట్లు అప్పులు అని మీకు తెలుసు. మీరు మంచి చేస్తారు అని ప్రజలు మీకు ఓటేశారు. ఇది మంచి ప్రభుత్వం కాదు...ముంచే ప్రభుత్వం. సూపర్ సిక్స్ ఎప్పటి నుంచి అమలు చేస్తారు...ఒక శ్వేత పత్రం విడుదల చేయండని అన్నారు.

## మహనీయుడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ

(మొదటి పేజీ తరువాయి)

పూలమాలలు వేశి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీ ఏకాత్మతామానవతావాదాన్ని ప్రతి పాదించిన మహనీయుడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ .దేశ సంస్కృతి ఆధారంగా పాలనా విధానాలను ఆయన ప్రతిపాదించారు.దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీ భావజాలాన్ని బిజెపి పుణికి పుచ్చుకుందని అందువల్ల అంత్యోదయ సిద్దాంతం ఆధారంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారు.బిజెపి శ్రేణులు దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీ ఆలోచనలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తారన్నారు. రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు నిర్వహించాలని పురంధేశ్వరి పిలుపు ఇచ్చారు ఈకార్యక్రమంలో బిజెపి మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగభూషణం, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి నిర్మలా కిషోర్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, బిజెపి రాష్ట్ర కోశాధికారి కందుకూరి సత్యనారాయణ , ఎన్టీఆర్ జిల్లా పార్టీ ఇంఛార్జి బ్రహ్మం,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం,మాదల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సానుకూల మార్పు కోసం ఓటు వేయండి

(మొదటి పేజీ తరువాయి)

మీ ఓటు సానుకూల మార్పుకు దోహదపడుతుంది. మీ భవిష్యత్తుకు భద్రతను కల్పిస్తుంది. సంక్షేమానికి హామీనిస్తుంది. ఒకేఒక్కఓటు మీ రాజ్యాంగ హక్కులను సంరక్షిస్తుంది. ఈ ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోబోతున్న ఓటర్లను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. ఈ ఎన్నికలు జమ్మూకాశ్మీర్‌కు మలుపు. ఈ కీలకమైన మార్పు జరగాలంటే ప్రజాస్వామ్య శక్తిని ఉపయోగించుకుందాం' అని ఖర్గే ఎక్స్ ట్వీట్‌లో పేర్కొన్నారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా తగ్గించిన తర్వాత ఆ రాష్ట్రంలో నిరుద్యోగం, అవినీతి, భూమి హక్కులు, సామాజిక న్యాయం వంటి సమస్యలు ప్రబలంగా మారాయి. ఈరోజు మీరు ఓటు వేసేటప్పుడు, ఇవిఎం బటన్ నొక్కేటప్పుడు ఈ దశాబ్దం బిజెపి ప్రభుత్వ మోసంలో ఎలా పోగొట్టుకుందో ఆలోచించండి అని ఖర్గే ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.400 కోట్లు ఓ చరిత్ర

(మొదటి పేజీ తరువాయి)

జరగకపోవడంతో ఇంత నష్టం జరిగింది. అక్రమ కట్టడాలు కూడా గత ఐదు సమత్సరాలు లో పెరిగిపోయాయి. ప్రకాశం బ్యారేజ్ కు అల్ టైం రికార్డ్ స్థాయి వరద వచ్చింది. మనం నేచర్ తో ఆడుకోవడం వల్ల ఇంతటి ముప్పు. గత పాలకులు చేసిన పాపాలు ప్రజలకు శాపాలు గా మారాయి. వరద సమస్య తీవ్రత నాకు అర్ధం అయింది కాబట్టే నేను కలక్టరేట్ లో బస చేసాను. ఒక ముఖ్య మంత్రి గా ఉండి ప్రజలకు వరదల సమయంలో నీరు అడిగితే ఇవ్వలేని పరిస్థితి. నేను అను నిత్యం ఇక్కడ ఉండి సీనియర్ అధికారులుతో పనిచేపించాం. అత్యవసరంగా కలెక్టర్ లకు నిధులు విడుదల చేసి ఎక్కడ వెనుకాడకుండా ఖర్చు చేయమని అదేశించేం. వరదల గురించి దాని తీవ్రత గురించి ప్రధానితో మాట్లాడాను. ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించి ప్రజలకు అందుబాటులో సహాయ చర్యలు చేసాం. ఎక్కడా అయితే ఇబ్బంది కర పరిస్థితులు ఉన్నాయో అక్కడికి నేను పదే పదె తిరిగాం. కొన్ని వేల మంది వరద సహాయ చర్యలు లో పనిచేశారు. 47 లక్షల బిస్కెట్ ప్యాకెట్ లు పంపిణీ చేసారు. ఒక కోటి పది హెను లక్షల ఆహార పొట్లాలు అందించాం. వరదలు తర్వాత 75 వేళ ఇల్లు శుభ్రం చేసాం. 20 వేళ మెట్రిక్ టన్నులు గార్బేజ్ తీసేం. ఇటువంటి వరదలు భవిషత్ లో వస్తె ముందస్తు చర్యలు తీసుకున్నాం. చాలా మార్లు వరద సహాయ చర్యలు కు సిఎం రిలీఫ్ 400 కోట్లు రూపాయిలు వచ్చాయి. విల్ చెర్లలో వచ్చి డబ్బులు ఇచ్చేరు. వరద సహాయంతో చిన్న పెద్ద అందరూ సహాయం చేసేరు. పిల్లలు కిడ్డి బ్యాంక్ లో దాచుకున్న డబ్బులు అన్ని వరద సహాయ నిధికి ఇచ్చారని అన్నారు.

## 'హైడ్రా' పేరుతో ప్రభుత్వం హైడ్రామాలు చేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

పడిందని తెలిపారు. తమ పాలనలో హైదరాబాద్ నగరానికి బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లను కోటాయించామని గుర్తు చేశారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను కూడా పూర్తిగా మెరుగుపరిచామని అన్నారు. కానీ, ఈ 10 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క మంచి పని జరిగిన దాఖలాలు లేవని తెలిపారు. ఇక హైదరాబాద్ ట్రాఫిక్ విషయానికొస్తే.. ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని ఎద్దేవా చేశారు. వర్షం వస్తే చాలు ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ జామ్ అవుతోందని తెలిపారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను నేలమట్టం చేస్తూ హైడ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. వరుస కూల్చివేతలతో సామాన్యుల వేధిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఒకవేళ ప్రభుత్వం ఆక్రమణలు తొలగించాలనుకుంటే బాధితులకు ప్రత్నామ్నాయం చూపి ఆ పని చేయాలన్నారు. ఆక్రమణలు తొలగించే ముందు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## లడ్డు వివాదం.. మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబుగారు తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, చంద్రబాబు గారు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో సెప్టెంబరు 28, శనివారం రోజున పూజల్లో పాల్గొనాలని వైయస్సార్‌సీపీ పిలుపునిస్తోంది" అంటూ ట్వీట్ చేశారు జగన్. ఈనెల 28న వై.ఎస్. జగన్ తిరుమలకు వచ్చి శ్రీవేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్నారు.

## జమ్మూకాశ్మీర్ ప్రజాస్వామ్య వేడుకకు 15 దేశాల దౌత్యవేత్తలు

(మొదటి పేజీ తరువాయి)

అల్జీరియా, స్పెయిన్, సౌత్ ఆఫ్రియా దేశాలతోపాటు మరికొన్ని దేశాలకు చెందిన దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. ప్రత్యేక హోదా కోల్పోయిన ఆ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత దాదాపు జమ్మకాశ్మీర్ మొత్తం అనేక నిర్బంధాలను ఎదుర్కొంది. యావత్ ప్రపంచం దీనిపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలను పరిశీలించేందుకు, ప్రజాస్వామ్య వేడుకలో ప్రజలు ఏ విధంగా పాల్గంటున్నారో తెలుసుకునేందుకు దౌత్యవేత్తలు జమ్మూకాశ్మీర్‌కు తరలివచ్చినట్లు అధికారికవర్గాలు తెలిపాయి.

## అమెరికా ఆధిపత్యం కోసమే క్వాడ్ : చైనా

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోడానికి, ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి యత్నిస్తున్నాయని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వ్యాఖ్యానించారు. దక్షిణ, తూర్పు చైనా సముద్ర ప్రాంత జలాల్లో తమ సార్వభౌమాధికారాన్ని, సముద్రజలాల హక్కులను పరిరక్షించుకోవాలన్న కృత నిశ్చయాన్ని ఈ విదేశీ శక్తుల జోక్యం ఏ రకంగానూ దెబ్బతీయలేదని ఆయన స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్ స్వంత పట్టణమైన విల్మింగ్టన్‌లో క్వాడ్ సదస్సు ముగిసిన రెండు రోజుల తర్వాత చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్‌జియాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. సముద్రజలాలపై ఆందోళనలు అన్న ముసుగులో మిలటరీ మద్దతును కూడగట్టుకోవడానికి, భద్రతా సహకారాన్ని పెంచుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తోందని, అందుకే క్వాడ్ సదస్సును నిర్వహించిందని విమర్శించారు. వాషింగ్టన్ గుత్తాధిపత్యాన్ని శాశ్వతం చేయడానికి క్వాడ్‌ను ఒక సాధనంగా వాడుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. నేరుగా చైనా పేరును ప్రస్తావించకుండా తూర్పు, దక్షిణ చైనా సముద్ర జలాల్లో పరిస్థితుల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ క్వాడ్ సంయుక్త ప్రకటన వెలువరించింది. గతేడాది కన్నా పరుషమైన భాషను ఈసారి ఉపయోగించారు. అక్కడ పరిస్థితి సుస్థిరంగా వుందని లిన్ స్పష్టం చేశారు. ఆ ప్రాంతానికి వెలుపల వుండే కొన్ని దేశాలు చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఎవరు ఎంతలా జోక్యం చేసుకున్నా, రెచ్చగొట్టినా చైనా నిబద్ధతను, దీక్షను, కృత నిశ్చయాన్ని సడలించలేరని స్పష్టం చేశారు.

## నటి జత్వానీ కేసులో ఐపీఎస్ విశాల్ గున్నీకి ఊరట



**అమరావతి:** నటి కాదంబరీ జెత్వానీ కేసులో ఐపీఎస్ విశాల్ గున్నీకి హైకోర్టులో ఊరట లభించింది. అక్టోబర్ 1 వరకు ఆయనపై చర్యలు తీసుకోవద్దని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. ఆరోజుకు విచారణను వాయిదా వేసింది. కాగా దర్యాప్తు పేరుతో తనను వేధించినట్లు జెత్వానీ గున్నీతో పాటు మరో ఇద్దరు పోలీస్ ఉన్నతాధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటాపై ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్తాంగత ప్రభుత్వం రోడ్లు నిర్మించలేదు, కనీస గుంతలు కూడా పూడ్చలేదు. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పారిశ్రామికవేత్తలు కూడా వెనక్కి వెళ్లిపోయారు. ఎకనామిక్ యాక్టివిటీ మొత్తం రివైజ్ చేయాలి, మౌలిక సదుపాయాలపై పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలి. వెనుకబడిన ఏపీని మళ్లీ ముందుకు తీసుకుళ్లేందుకు సమ్మిట్ ద్వారా చర్చిస్తున్నాం. వారి సలహాలతో వాటిని ముందుకు తీసుకెళ్తాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం. ఎవరెక్కువ ఉద్యోగాలు కల్పిస్తే అందుకు తగ్గట్లుగా రాయితీలు కల్పిస్తాం. పెట్టుబడులను పెద్దఎత్తున ఆహ్వానిస్తున్నాం.విశాఖను ఐటీ డెస్టినేషన్ గా తీర్చిదిద్దుతాంగతంలో అనేక డేటా సెంటర్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాం. గత ప్రభుత్వం పక్కనపెట్టేసింది. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున విశాఖలో పెట్టుబడులు రాబోతున్నాయి. విశాఖను ఇతర రాష్ట్రాలతో పోటీపడేవిధంగా చేస్తాం. నిరుద్యోగ యువతకు సొంత రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పిస్తాం. ఇప్పటికే అనేక ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీతో మేం చర్చించాం. ఇప్పటికే విశాఖలో ఉన్న ఐటీ కంపెనీలతో సమావేశమై వారికున్న సమస్యలపై చర్చించడం జరిగింది. అవన్నీ పరిష్కరించడం జరిగింది. ఓ పెద్ద ఐటీ కంపెనీ 1500 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. వచ్చే ఐదేళ్లలో 20వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం. ఆ కంపెనీకి గతంలో వీధిదీపాలు కూడా వేయలేదు. వారికి కావాల్సిన బస్ సౌకర్యాలు అందజేయలేదు. అవన్నీ క్లియర్ చేశాం. కొంతమంది పారిశ్రామికవేత్తలు కూడా వచ్చారు. ఫీల్డ్ విజిట్స్ కి కూడా వెళ్తున్నాం.రాబోయే వంద రోజుల్లో ఐటీ పాలసీ తీసుకువస్తాంరాబోయే వంద రోజుల్లో ఐటీ, జీసీసీ పాలసీ తీసుకువస్తాం. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఐటీ పెట్టుబడులు తీసుకువస్తాం. ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై దృష్టిసారిస్తున్నాం. డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నాం. గతంలో ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాం. దాదాపు లక్ష కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారు. భూమి కూడా ఇచ్చి శంకుస్థాపన కూడా చేశాం. వైసీపీ ప్రభుత్వంలో నీరుగారిపోయింది. వారందరితో సమావేశమై త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం.

## సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ఎన్డీఏ కూటమి విఫలం

### కాంగ్రెస్ కమిటీ శ్రేణుల నిరసన: థాలి బజావో!

**రాయచోటి, సూర్య వాస్తవం:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని కోరుతూ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు,అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 'థాలి బజావో' నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన నూరు రోజులు దాటిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో కరపత్రాలు పంచి పెట్టి,ప్రజలకు మాయ మాటలు చెప్పి, అధికారాన్ని చేపట్టాక టిడిపి, జనసేన, బిజెపి అగ్రనాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఎంతో నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు కూటమి ప్రభుత్వం మోసం చేయడం అన్యాయమన్నారు. ఎన్నికల హామీలను పక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు అమలు చేస్తుంటే మన కూటమి ప్రభుత్వం నిద్రపోతుందని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ తో పాటు కాంగ్రెస్ ముఖ్య నేతలు, మదనపల్లి పట్టణ అధ్యక్షుడు రెడ్డి సాహెబ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య, డిసిసి మహిళా అధ్యక్షురాలు గోసాల దేవి, డిసిసి చీఫ్ సెక్రటరీఅమీర్ లు ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు రాయచోటి చెన్న కృష్ణ, సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ భాష, దర్బార్, మహమ్మద్ అలీ ఖాన్, మహ్మద్ రఫీక్, సద్దాం, నాయబ్ సాబ్, షఫీ, రవి, శివకృష్ణ, వెంకటాద్రి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## 28 న ఉదయం 10 గంటలకు ఒక ఆధ్యాత్మిక అవగాహన సదస్సు

**రాయచోటి-సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా లోని దేవాలయాల పాలకవర్గ చైర్మన్లు, ఇన్స్పెక్టర్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, దేవాలయ ఉద్యోగులు, దేవాలయ పూజరులకు కలిపి ఈనెల28 న ఉదయం 10 గంటలకు ఒక ఆధ్యాత్మిక అవగాహన సదస్సు నిర్వహించనున్నామని జిల్లా దేవాదాయ శాఖ అధికారి సి. విశ్వనాథ్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయ సనాతన ధర్మము దేవాలయాల పురోగతి పరిరక్షణ బాధ్యతలు, భారతీయ సంస్కృతి తదితరాల గురించి సదస్సులో చర్చ ఉంటుందని చెప్పారు.శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం, రాయచోటి నందు ఉదయం 10 గంటలకు మొదలవుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమములో డాక్టర్ పసుపుటి శంకర్, స్పెషల్ జుడిషియల్ రాజంపేట మెజిస్ట్రేట్‌చే పై విష యాలపై ఆధ్యాత్మిక ఉపన్యాసం ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల ప్రతిఒక్కరూ హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

## రెండు రోజులు భారీ వర్షాలు..

**హైదరాబాద్ -సూర్య వాస్తవం:** తెలంగాణలో రాగల రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తుందని పేర్కొంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తం ప్రస్తుతం దక్షిణ ఛత్తీస్‌గఢ్, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది దక్షిణం వైపు వంగి ఉందని తెలిపింది. దాంతో బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల గాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు భారీ వర్షాలు పడేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, ఖమ్మం, మహబూబాబాద్, జనగాంతో పాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

### మణిపూర్ మంటలు

# చల్లారేది ఎప్పుడు..?

ఈశాన్య ప్రాంతంలో వివిధ జాతుల గ్రూపుల మధ్య, అస్తిత్వ సంక్షోభం జాతుల మధ్య సంఘర్షణలు పెక్కింటికి దారి తీసింది. ఈశాన్య భారతంలో సంఘర్షణ పరిస్థితిని అర్థం చేసుకోవడం సంక్లిష్టమైన అంశం. ఆ ప్రాంత సాంఘిక, సాంస్కృతిక, చారిత్రక, జాతుల రూపురేఖల గురించి లోతైన అవగాహన కలిగి ఉండడం అవసరం. నాలుగు దేశాల అంతర్జాతీయ సరిహద్దులతో ఈశాన్య భారతం కీలకమైన, వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతం. ఈశాన్య ప్రాంతంలోని రాష్ట్రాలు అన్నీ సాంస్కృతికంగా, భాషపరంగా, మతపరంగా భిన్నస్వభావం కలవి. భాష సంబంధిత అంతరంపరంగా విభిన్నతలు, మంగ్లాయిడ్, ఆస్ట్రలాయిడ్ జాతి మూలాలు, మతపరమైన బహుత్వం ఆ ప్రాంతాన్ని విలక్షణమైనదిగా చేశాయి. ఈశాన్య భారతంలో అసమ్మతికి ప్రధాన కారణాలు భాష సంబంధిత సాంస్కృతిక లొంగుబాటు భయం, ఆర్థికపరమైన అలక్షం, రాజకీయ శక్తుల వైఫల్యాలు. ఈశాన్యంలో అస్తిత్వ రాజకీయాలకు ప్రధాన కారణం జాతి ప్రజల విలక్షణ మనస్తత్వం. ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక భావన కోల్పోతామేమోనన్న ఉద్దేశంతో ప్రత్యేక హక్కులు పొందాలనే మనస్తతం వారిది. తమ అస్తిత్వాన్ని చాటిచెప్పడానికి ఈశాన్యంలో పలు జాతి ఉద్యమాలు చోటుచేసుకున్నాయి. జాతుల మధ్య అశాంతి దేశానికి నేరుగా ఒక సవాల్. అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ జాతుల, సాంస్కృతిక, మతపర, భాషాపర వర్గాల సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి. వివిధ ప్రభుత్వాలు ఈశాన్యంలో తిరుగుబాటు సమస్య పరిష్కారానికి విభిన్న విధానం అనుసరిస్తూ వచ్చాయి. మరొక గ్రూపును తుడిచిపెట్టేందుకు ఒక గ్రూపును ప్రోత్సహించడం, ప్రధాన స్రవంతిలోకి తిరిగి వచ్చేందుకు ప్యాకేజీలు అందజేయడం, ఒప్పందం కుదుర్చుకునేందుకు సంభాషణ కర్తలను నియోగించడం, తిరుగుబాటు నిరోధక సైనిక కార్యకలాపాలు మొదలైనవి ప్రభుత్వం తిరుగుబాటు సమస్య పరిష్కారానికి అనుసరించిన వ్యూహాలు. అయితే. ప్రభుత్వం అనుసరించిన ఆ విధానాలు ఫలితాలను ఇచ్చాయి. జయప్రదంగా ఒప్పందం కుదుర్చుకున్న తరువాత అనేక తిరుగుబాటు సంస్థలు లొంగిపోయాయి. ఆ ఒప్పందం కొత్త రాష్ట్రం, రాజ్యాంగం ఐదవ లేక ఆరవ షెడ్యూల్ కింద రాష్ట్రం పరిధిలోనే స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రాంతం ఏర్పాటుకు దారితీసింది. అయితే, ఈశాన్య ప్రాంతంలో తిరుగుబాటు ధోరణి విష వలయం నెమ్మదించడం లేదు. పూర్వపు గ్రూపులు ప్రధాన స్రవంతిలో కలసిపోయిన మరుక్షణం కొత్తగా తీవ్రవాద వర్గాలు ఆవిర్భవిస్తున్నాయి. బంగ్లాదేశ్ నుంచి రాష్ట్రంలోకి విదేశీ జాతీయుల చొరబాటుకు వ్యతిరేకంగా 1979లో మొదలై ఆరు సంవత్సరాలు సాగిన అస్సాం ఉద్యమం ఈశాన్య భారత చరిత్రలో సుదీర్ఘ సాంఘిక అశాంతుల్లో ఒకటిగా నిలిచింది. చారిత్రక అస్సాం ఒప్పందంపై సంతకాలు జరగడంతో ఆ ఉద్యమం 1985లో అంతమైంది. ఆ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువ నాయకులు పూర్వపు అసమ్ గణపరిషత్ (ఎజిపి) పేరిట ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేసిన తరువాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారు. అస్సాం ప్రజల కోసం స్వతంత్ర సార్వభౌమ దేశం ఏర్పాటు డిమాండ్‌తో 'అస్సాం సమైక్య విమోచన కూటమి (ఉల్ఫా) పేరిట అస్సాంలో బలమైన తిరుగుబాటు గ్రూప్ ఆవిర్భావానికి అస్సాం ఉద్యమం వీలు కల్పించింది. అగ్రశ్రేణి నాయకులు అనేక మంది తమ అనుచరులతో కలసి ప్రభుత్వానికి లొంగిపోయి ప్రధాన స్రవంతిలో కలిశారు. కానీ, ఒకింత బలహీనపడిన ప్రధాన గ్రూప్ మాత్రం తమ కమాండర్ ఇన్ చీఫ్ పరేష్ బారువా అలియాస్ పరేష్ అసమ్ నాయకత్వంలో ఇప్పటికీ క్రియాశీలకంగా ఉన్నది. 16 మాసాలుగా హింసాత్మక జాతి ఘర్షణలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మణిపూర్ ఇండియన్ యూనియన్‌లో చేరినప్పటి నుంచి పలు జాతుల ఘర్షణలు చూసింది. మణిపూర్‌లో వివిధ భౌగోళిక ప్రాంతాల్లో జనాభా పంపిణీ విలక్షణమైనది. ప్రధానమైన హిందువుల వర్గం మైతైలు మణిపూర్ జనాభాలో 53 శాతం ఉంటారు. కానీ వారికి రాష్ట్రంలోని లోయలో 10 శాతం మాత్రమే భూమి ఉన్నది. మరొక వైపు కుకీలు, నాగాలు చాలా వరకు పర్వత ప్రాంతాల్లో 90 శాతం స్థలాన్ని ఆక్రమించుకుని ఉన్నారు. వారిలో చాలా మంది క్రైస్తవులు. రాష్ట్ర జనాభాలో వారు 40 శాతం ఉంటారు. తాము అధిక సంఖ్యాకులు అయినందున మైతైలకే శాసనసభలో అధిక శాతం ప్రాతినిధ్యం ఉన్నది. అది మైతై ఆధిపత్య తత్వాన్ని ప్రోత్సహిస్తోంది. మెజారిటీ సమాజం చేతుల్లో అధికారం కేంద్రీకృతం కావడం, ప్రాంతీయ, పాలకవర్గ సమగ్రతకు ముప్పు భావన. జాతుల గ్రూపుల్లో వేర్వేరు మతపర అస్తిత్వం నమ్మకం లోటును సృష్టించింది. మైతై ఆధిపత్యవాద తత్వం మణిపూర్‌లో రాజకీయాలను, సామాజిక సంబంధాలను ప్రభావితం చేసింది. మైతై ముఖ్యమంత్రులు గడచిన 34 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. కుకీలు, నాగాల్లో పెరుగుతున్న అసమ్మతికి అది ఒక కారణంగా ఉన్నది. రాష్ట్ర బడ్జెట్, అభివృద్ధి పథకాల్లో అత్యధిక భాగం మైతై ఆధిక్యం గల ఇంఫాల్ లోయపైనే కేంద్రీకృతం అవుతున్నాయని మణిపూర్ మైనారిటీలు ఆరోపించారు. అధికారం, అభివృద్ధి పంపిణీలో అసమతుల్యం, జీవన ప్రదేశాల కోసం పోటీ మణిపూర్‌లో వివాదానికి ప్రధాన కారణం. గతంలో నాగాలు, కుకీ జోల మధ్య, నాగాలు, మైతైల మధ్య హింసాత్మక ఘర్షణల సందర్భాలు ఉన్నాయి. మైతైలు, పంగల్ (ముస్లిం) మైతైల మధ్య అంతర్గత వర్గ దౌర్జన్య సంఘటనలు కూడా 1993లో జరిగాయి. వాటిలో సుమారు 100 మంది మృతి చెందగా, అనేక మంది నిర్వాసితులయ్యారు. 1997 -98లో కుకి పైలే లేదా కుకి జోమి వివాదం వంటి అంతర్‌వర్గ ఘర్షణ కూడా జరిగింది. దానిలో 352 మంది మరణించారు. 13 వేల మందికి పైగా నిర్వాసితులయ్యారు. ఈశాన్యంలోని తిరుగుబాటు గ్రూపులు అన్నిటికీ విదేశీ శక్తుల ప్రాపకం ఉన్నది. తుపాకులు, మాదకద్రవ్యాల సరఫరా, ఆశ్రయం, విదేశీ భూభాగంలో శిక్షణ వంటివి ఆ శక్తులు సమకూరుస్తున్నాయి. తీవ్రవాద సంస్థలు ఒకటి లేదా అంతకు మించిన దేశాల నుంచి, ముఖ్యంగా మయన్మార్, బంగ్లాదేశ్, భూటాన్, చైనా నుంంచి కార్యకలాపాలు సాగిస్తుంటాయి. నల్లమందు సేద్యం, లక్షిత జాతివర్గంపై దాడికి డ్రోన్ వినియోగం, మయన్మార్ నుంచి కుకి జో ప్రజలు పెద్ద ఎత్తున చొరబడడం వాస్తవంగా తీవ్ర వివాదంలో పైపై మెరుగు అంశమే. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఆధిపత్యవాద పాత్ర, తీవ్రవాదుల గ్రూప్‌ను దాదాపుగా రాష్ట్రాన్ని పాలించేందుకు అనుమతించడం, మతపరంగా, జాతులపరంగా ప్రాబల్య వర్గాలను పోలీస్ స్టేషన్ల నుంచి ఆయుధాలను కైవసం చేసుకోనివ్వడం రాజధర్మం, మానవ హక్కుల ఉల్లంఘనే. కేంద్ర ప్రభుత్వ నిష్క్రియపరత్వం, మణిపూర్‌పై ప్రధాని దీర్ఘకాలిక మౌనముద్ర, బిజెపి ప్రభుత్వాల మతతత్వం, పాలనలో అసమర్థతను ప్రదర్శించాయి. రాష్ట్రంలో చిరకాల శాంతి కోసం రెండు ప్రత్యర్థి వర్గాలను చర్చల వేదికకు తీసుకురావడం, ఉభయ పక్షాల సాంఘిక సంస్థలకు పాత్ర కల్పించడం ఏకైక పరిష్కార మార్గం. అయితే, ఢిల్లీ గాని, ఇంఫాల్ గాని ఈ మార్గాన్ని ఎన్నడూ ఎంచుకోలేదు. మతతత్వ, కులతత్వ, సంకుచిత రాజకీయ దృక్పథాలతో సమ్మిళితమైన ఆధిపత్య భావన ఈ సంఘర్షణ పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. సంపూర్ణమైన, సమతావాద, మానవతావాద దృక్పథం, సామాజిక చర్చ మాత్రమే ఈ ప్రాంతంలో సుస్థిర శాంతిని, ప్రగతిని సాధించగలవు.

# వ్యూహాత్మక తప్పిదాలతో వైసీపీ



**విజయవాడ-సూర్య వాస్తవం**

రాజకీయాల్లో ఎప్పుడూ తప్పించుకునేందుకు ఓ దారిని పార్టీలు సిద్ధంగా ఉంచుకుంటాయి. అడ్డంగా దొరికిపోవాలని ఎవరూ అనుకోరు. అందుకే ఏదైనా సమస్య వస్తే తమ మాటల్ని వక్రీకరించారనో తప్పుగా అర్థం చేసుకున్నారనో చెప్పి సర్దుకుంటారు. కానీ ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతున్న లడ్డూ నెయ్యి కల్తీ అంశంలో వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ మొత్తం వ్యవహారాన్ని తన పార్టీకి అంటించుకునే విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించారు. తెలుగుదేశం పార్టీ, జనసేన జరిగిన తప్పును వైసీపీ, జగన్ తప్పు అని చెప్పడానికి ప్రయత్నించడం సహజం. అలాంటి సమయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన వైసీపీ, జగన్ పూర్తిగా దానికి బాధ్యత వహిస్తూ.. తెరపైకి వచ్చారు. తప్పేమీ జరగలేదని వాదిస్తూ పోతున్నారు. దీని వల్ల మంచి కంటే చెడు ఎక్కువ జరుగుతోంది. తప్పు జరిగిందని నమ్మేవాళ్లంతా.. వైసీపీ, జగన్ వల్లే అనుకునే పరిస్థితి వచ్చేసింది. కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో చంద్రబాబు కల్తీ నెయ్యి గురించి ప్రస్తావించారు. ఖచ్చితంగా ఆ అంశం సంచలనం సృష్టిస్తుంది. వైసీపీ, జగన్‌పై ఉన్న అన్యమత ముద్ర కారణంగా ఇది మరింత సంచలనం అవుతుంది. అలాంటి సమయంలో ఏ పార్టీ అయినా ఆ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. సవాళ్లు, ప్రతి సవాళ్లు కాకుండా.. నిరూపించాలని సవాల్ చేయాలి. అది కూడా.. ఈ వాదన అంతా.. టీటీడీలో బాధ్యులుగా ఉన్న వారినే ముందుగా పెట్టి నడిపించారు. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డిలతో వివరణ ఇప్పిస్తే సరిపోయేది. కానీ నేరుగా జగన్ వచ్చి.. అసలు కల్తీ జరగలేదని చెప్పడం ద్వారా.. మొత్తం జరిగిన వ్యవహారం అంతా జగన్, వైసీపీ కనుసన్నల్లోనే జరిగిందన్న భావనకు జనం వచ్చేశారు. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. టీటీడీ స్వతంత్ర బోర్డు. అందులో సందేహమే లేదు. కానీ ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తుంది. కానీ సీఎం అయినా మరెవరు అయినా రోజువారీ వ్యవహారాలను చూడరు. నెయ్యి కొనుగోలు అంశంలో ఏం జరిగిందో టీటీడీలో పెద్దలకే తెలియాలి. అయితే ఏం జరిగినా బాధ్యులు..మాత్రం కాంట్రాక్టర్, టీటీడీలోని పెద్దలే . వారు వైసీపీ నేతలు అయినప్పటికీ.. బాధ్యత వారికే వ్యక్తిగంగా ఉంటుంది. కానీ ఈ వివాదాన్ని వైసీపీ మీదకు వచ్చేలా చేయడంలో వారి వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. లడ్డూ కల్తీ జరిగినట్లుగా తేలి ఉంటే అది ఖచ్చితంగా కాంట్రాక్టర్ తప్పిదమేనని.. అలాంటి వారికి అతి తక్కువ ధరకు కాంట్రాక్ట్ ఇచ్చిన పర్చేజింగ్ కమిటీదో.. లేకపోతే టీటీడీ పెద్దలదో అయి ఉంటుంది. ఇక్కడ పార్టీల ప్రస్తావన రాదు. కానీ వచ్చేలా చేయడానికి టీడీపీ, జనేసన చాలా సింపుల్ ట్రాప్ వేశారు. ఆ ట్రాప్ లో వైసీపీ, జగన్ పడిపోయారు. పలితంగా.. తిరుమలలో తప్పు జరిగిందని భావిస్తున్న ప్రతి ఒక్కరూ జగన్ వైపే చూస్తున్నారు. వైసీపీకి చాలా మంది రాజకీయల సలహాదారులు ఉన్నారు. అయితే వీరంతా లడ్డూ కల్తీ ఆరోపణల విషయంలో చంద్రబాబు చేసిన రాజకీయ వ్యాఖ్యల వ్యూహం ఏమిటో అర్థం చేసుకోలేకపోయారు. రాజకీయాల్లో ఆవేశం కంటే ఆలోచన ముఖ్యం. కానీ వైసీపీ ఆవేశంగా స్పందించింది. లాజికల్ గా వివరణ ఇవ్వడానికన్నా ఎదురుదాడి చేయడానికి ప్రాధాన్యం ఇచ్చింది. ఫలితంగా ఈ వివాదం వైల్డ్ ఫైర్ లా అంటుకుంది. ఇప్పుడు విచారణ జరగడం ఖాయం. అందులో కల్తీ కూడా తేలడం ఖాయం. ఇతర విషయాలు కూడా బయటకు వస్తాయి. ఇప్పటికే దర్శనాల బ్లాక్ మార్కెటింగ్ పై ప్రచారం జరుగుతోంది. ఇలా వచ్చే ప్రతి అంశాన్ని ఇక వైసీపీకి, జగన్ కే ముడిపెడతారు. వైసీపీ సమాధానాలు చెప్పుకుంటూ ఉండాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే ట్రాప్‌లో ఇరుక్కుపోయారు. లడ్డూ వివాదాన్ని తమపై వేసేసుకున్నారు. ఇక జరగబోయే రాజకీయంలో సర్వైవల్ స్టెప్స్ తెలివిగా వేయాల్సి ఉంటుంది.

# ఆదర్శవంతంగా కూటమి ప్రభుత్వ ప్రజా పాలన

## - నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్





**పుత్తూరు-సూర్య వాస్తవం:** ఇది మంచి ప్రభుత్వం... 100 రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పాలనను ఇంటింటికి వెళ్లి సచివాలయ అధికారులు ప్రజలకు వివరించాలని, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మరియు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం నగరి నియోజకవర్గం పుత్తూరు మండలం కెబిఆర్ పురం గ్రామంలో ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మరియు సంబంధిత అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై వారి సమస్యలు, గ్రామ సమస్యలు విని ఒక టైం లైన్ నిర్దేశించుకుని పరిష్కార చర్యలు చేపట్టే ప్రజా వేదిక అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కలెక్టర్లకు సంక్షేమం, అభివృద్ధి రెండు సమాంతరంగా జరగాలి అని ఎప్పుడూ చెప్పే వారని అన్నారు. సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి కనీసం పది నిమిషాలు సమయం కేటాయించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తైన నేపథ్యంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు వివరించి, చేయబోవు కార్యక్రమాల వివరాలను వారికి వివరించాలని, ఆ తర్వాత ఇంటిపై ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించాలని సూచించారు. ముఖ్యమంత్రి మెగా డిఎస్సీపై తొలి సంతకం చేసి నిరుద్యోగ యువతకు వెలుగులు నింపుతున్నారు అని, ఒకటో తేదీననే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇస్తున్న మంచి ప్రభుత్వం అని అన్నారు. మన రాష్ట్రంలో ఇస్తున్నంత పెద్ద మొత్తంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు దేశంలో ఎక్కడ కూడా ఇవ్వడం లేదని, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పలు కేటగిరీల కింద రూ.4000, రూ.6000, రూ.10వేలు, రూ 15 వేలు పేదలకు ప్రతి నెల ఒకటో తేదీన ఉదయాన్నే 6 గంటల నుండి సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి తలుపు తట్టి అందించడం జరుగుతోందని, ఈ నెల ఒకటో తేదీన ఇవ్వాల్సిన పింఛన్లను ఆదివారం ఉందని ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా, పెన్షనర్లకు ఇబ్బంది కలగకుండా ఒక రోజు ముందుగానే ఆగస్ట్ 31 ననే అందించిన గొప్ప ముఖ్యమంత్రి అని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పెన్షన్లు పెంచారని అన్నారు. అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ ద్వారా పేదలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం నామ మాత్రపు ధరతో ఆకలి తీరుస్తున్నారు. విజయవాడ వరదల సమయంలో సిఎం గారి పనితీరు ఆదర్శవంతం, స్ఫూర్తి దాయకం అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశ్రమలు రావడానికి మన జిల్లాలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఎమ్మెల్యే గారు కోరినట్లు వడమాల పేట మండలంలో, పుత్తూరు నియోజక వర్గంలో పరిశ్రమల స్థాపనకు భూములు పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశ్రమలు వస్తె నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, రెవెన్యూ మెరుగు పడుతుందని తెలిపారు. రహదారి అంశం పరిష్కారానికి చర్యలు, 60 కేఎల్ ఓహెచ్ఎస్ఆర్ జలజీవన్ మిషన్ క్రింద ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు సంబంధిత అధికారులతో మాట్లాడుతమని, పశువుల మేతకు తీసుకెళ్లేందుకు డికేటి పట్టాలలో భూముల్లో దారి చూపించాలని పలువురు కోరిన మేరకు రెవెన్యూ అధికారులు సర్వే అధికారులు సంయుక్తంగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ప్రజా కార్యక్రమం అని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజక వర్గ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. హరిజన వాడలో సిసి రోడ్లు, డ్రెయిన్లు 12 లక్షలతో, 3.50 లక్షలతో ఇతర పనులు, త్రాగు నీటి పైప్ లైన్లు ఏర్పాటు చేస్తామని శుద్ధమైన త్రాగు నీరు అందిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని అన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడం కొరకు చర్యలు, అలాగే పెంచిన పింఛన్లు దేశంలోనే ఎక్కువ స్థాయిలో మొత్తాన్ని పేద ప్రజలకు అర్హులైన వారికి ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లను అందిస్తున్నామని, ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం, విజయవాడ వరదల్లో 70సం.ల వయసులో మన ముఖ్యమంత్రి పది రోజుల పాటు శ్రమించి వరద బాధితులకు అండగా నిలిచి సాయం అందించి సాధారణ స్థితులు తెచ్చారని, గొప్ప ప్రజా నాయకుడు అని అన్నారు. అభివృద్ధి జరగాలంటే పరిశ్రమలు రావాలి, మన నియోజక వర్గంలో పుత్తూరు, వడమాల పేట లో పరిశ్రమలు వచ్చేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. పుత్తూరులో పలు విద్యా సంస్థలు ఏర్పాటు ఉన్నాయని, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు మన నియోజ వర్గంలో కల్పించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ప్రజా వేదికలో ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రజల నుండి అర్జీలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఇందిరమ్మ, తాసిల్దార్ వెంకటేశ్వర్లు తదితర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# నన్ను ట్రాప్ చేశారు : హర్షసాయి



**హైదరాబాద్-సూర్య వాస్తవం:**

రేప్ కేసుపై యూట్యూబర్ హర్షసాయి నోరు విప్పాడు. డబ్బు కోసమే తప్పుడు ఆరోపణలు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. నా గురించి మీకు తెలుసు.. త్వరలోనే నిజానిజాలు బయటకు వస్తాయి అని పేర్కొన్నాడు. తనపై వచ్చిన ఆరోపణలకు తన అడ్వకేట్ సమాధానం చెబుతారని వెల్లడించాడు. మరోవైపు పరారీలో ఉన్న హర్షసాయి కోసం పోలీసుల గాలింపు చేపట్టారు. హర్షసాయి కుటుంబ సభ్యులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలిసింది. హర్షసాయితో పాటు అతని ఫ్యామిలీ మెంబర్స్ ఫోన్లు స్విచ్చాఫ్ చేశారు. హర్షసాయి నుంచి ప్రాణహాని ఉందని బాధితురాలు చెబుతున్నారు. కాగా బాధితురాలి ఫిర్యాదులో కీలక అంశాలు వెలుగుచూశాయి. 'మెగా' సినిమా కాపీ రైట్స్ కోసం హర్ష పట్టుబడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. సినిమాకు బాధితురాలు నిర్మాతగా వ్యవహరించింది. మత్తుమందు ఇచ్చి తనపై అఘాయిత్యానికి పాల్పడినట్టు.. ఫిర్యాదులో రాసుకొచ్చింది. ఆ సమయంలో వీడియోలు తీసి.. కాపీరైట్స్ ఇవ్వకపోతే వీడియోలు వైరల్ చేస్తానని బెదిరిస్తున్నాడని ఆమె పోలీసులకు ఇచ్చిన కంప్లైంట్‌లో తెలిపింది. యూట్యూబ్ చూసే ప్రతి ఒక్కరూ ఏదో సమయం హర్షసాయి వీడియోలు చూసే ఉంటారు. మొదట్లో యూట్యూబర్‌గా కెరియర్ బిగెన్ చేసిన హర్షసాయి..ఆ తర్వాత సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్స్‌గా మారాడు. వెరైటీ కాన్సెప్ట్‌లు, క్రియేటివ్ థాట్స్‌తో రీల్స్, వీడియోలు, షార్ట్ వీడియోలు చేసి బాగా పాపులర్ అయ్యాడు. దీంతో సోషల్ మీడియాలో హర్షసాయికి భారీ ఫాలోయింగ్ ఏర్పడింది. త్వరలో వెండితెరపై కూడా అడుగుపెట్టబోతున్నాడు..హర్షసాయి. మెగా పేరుతో ఓ పాన్ ఇండియా రేంజ్ సినిమాలో లీడ్ రోల్‌లో హర్షసాయి నటిస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమా టీజర్‌ను కూడా లాంచ్ చేశారు. తాను సంపాదించిన సొమ్ములో.. కొంత పేదలకు పంచి పెడుతూ పాపులారిటీ ఎంచిన హర్షసాయిపై అనేక విమర్శలు కూడా ఉన్నాయి. అక్రమ బెట్టింగ్ యాప్స్‌ను హర్షసాయి ప్రమోట్ చేస్తూ కోట్లు సంపాదించినట్లు గత కొంతకాలం విమర్శలు వస్తున్నాయి. ఇప్పుడు తాజాగా పెళ్లిపేరుతో హర్షసాయి మోసం చేశాడని ఓ సినీ నటి ఫిర్యాదు చేయడంతో..మరోసారి వార్తల్లోకి ఎక్కాడు హర్షసాయి

## కల్పవృక్ష వాహన సేవలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



**ఐరాల -సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బుధవారం ఉదయం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రత్యేక ఉత్సవాల్లో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ముందుగా కల్పవృక్ష వాహనంను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి స్వామి, అమ్మవార్లను వాహన సేవపై ఆశీనులు చేశారు. అనంతరం మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నుండి క్షీర కలశములతో పురవీధుల్లో ఊరేగింపుతో మేళ తాళాలు, నవదుర్గ వేషాలు, విచిత్ర వేషాలు, కేరళ వాయిద్యం, తప్పెడ గుండ్లు, నడుమ పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. తర్వాత ఆలయంలోని కళ్యాణ వేదిక నందు శాస్త్రోత్తంగా ప్రత్యేక కలశాభిషేకంను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో గురు ప్రసాద్, కాణిపాకం ఎస్సై ధరనిధర్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్టీలకు స్మశాన స్థలాన్ని కేటాయించిన తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్



**బంగారుపాళ్యం- సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం మొగిలి స్మశాన వాటికను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం మొగిలి ఎస్టీ కాలనీ స్మశాన వాటికను బంగారుపాలెం తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ లతోపాటు సర్వేర్లు వీఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి స్మశాన స్థలాన్ని కేటాయించడం జరిగింది. దీనికి సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ వారికి పంపించడం జరుగుతుందని తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు. మొగిలి ఎస్టీ సంఘ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం

**-చెట్లపొదల్లో కాలం చెల్లని మందులు**

**- వైద్య,ఆరోగ్య శాఖ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపించే సంఘటన**



**శాంతిపురం- సూర్య వాస్తవం :** ప్రభుత్వ నిధులతో వైద్య ఆరోగ్య శాఖకు సరఫరా చేసిన మందులను కాలం చెల్లక ముందే నిర్లక్ష్యంగా బయట పడేస్తున్న వైనం మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగింది.ప్రభుత్వ నిధులంటే ఆరోగ్య శాఖ అధికారులకు అలుసుగా తీసుకుంటున్నట్టున్నారు. రాళ్లబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొండ తిమ్మనపల్లికి వెళ్ళే దారిలో స్థానిక యూకలిప్టస్ తోటలో భారీగా మందులు పడి ఉండటాన్ని నడక దారిన వెళ్లే స్థానికులు గుర్తించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉండవలసిన మందులు చెట్ల పొదలలో ఉండటాన్ని చూసి స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీనిపై రాళ్లబూదుగూరు వైద్యాధికారిణి డాక్టర్ శివకుమారిని వివరణ కోరగా చిన్నారి దొడ్డి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది, ఇతర సిబ్బంది వారిని వివరణ ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ వైద్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు కాలం చెల్లకముందే రోగులకు అందజేసే మందులను నిర్లక్ష్యంగా బయటపడేయడంపై స్థానికులు గుర్రుమంటున్నారు.

## మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్యకి సన్మానం



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మెంబర్‌గా నియామకం పొందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్యని బుధవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దుస్సాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణయ్య యాదవ్, జిల్లా కన్వీనర్ మాదాసు మురళి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వడ్ల శ్రీనివాస ఆచార్య, గౌరవ అధ్యక్షులు ప్రభుకుమార్, జిల్లా కార్యదర్శులు వడ్డే బాల పెద్దయ్య, కాలే దేవానంద్, ఈడెం లక్ష్మీనారాయణ, మొండెం రామయ్య యాదవ్, బొలిశెట్టి శ్రీనివాసులు, గోవిందు రామ మునయ్య, తదితర బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలే విద్యార్థుల భవితకు పట్టుకొమ్మలు

**-ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోండి..**
**- విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**
**- చిత్తూరు పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్ సెలబ్రేషన్స్**



**చిత్తూరు -సూర్య వాస్తవం :** ప్రభుత్వ విద్యాసంస్థలే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పట్టుకొమ్మలన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు.బుధవారం చిత్తూరు నగరంలోని పివికేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్ సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అంతకు ముందు పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకున్న చిత్తూరు ఎంపీ కి, సిపిడిసి కార్యదర్శి రామకృష్ణ, ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ మీరా సాహెబ్, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు, ఎన్.సిసి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలనే చేసి పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రెషర్స్ సెలబ్రేషన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసాద రావు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థల కంటే ప్రభుత్వ విద్యాసంస్థలే మిన్న అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్య నభ్యసించినవారెందరో ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రజా ప్రతినిధులుగా దేశాన్ని పాలించారని, పాలిస్తున్నారని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించినప్పుడే .. సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. అదే సమయంలో సమయం విలువను గుర్తించి నడుచుకోవాలని ఆయన విద్యార్థులకు హితబోధ చేశారు. పి వి కే ఎన్ లాంటి ప్రభుత్వ విద్యా సంస్థలు దేశ ప్రతిష్ఠతను ఇనుమడింప చేస్తున్నాయన్నారు. పివికేయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించేందుకు ఎప్పుడూ వెనుకాడనన్నారు. విద్యార్థుల ఉన్నతికి బాటలు వేస్తున్న అధ్యాపకులను చిత్తూరు ఎంపీ ఈ సందర్భంగా అభినందించారు. సెలబ్రేషన్స్ తర్వాత చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు.



# మాసపల్లి ఇసుక స్టాక్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జెసి



**చిత్తూరు -సూర్య వాస్తవం :** ప్రభుత్వం స్యాండ్ పోర్టల్ ద్వారా ఇసుకను ఉచితంగా పొందేందుకు అమలు చేస్తున్న విధానాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి తో కలిసి నూతన ఇసుక విధానం 2024 లో భాగంగా ఇసుకను ఉచితంగా పొందడానికి ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఏపీ సాండ్ పోర్టల్ ద్వారా ఇసుక సరఫరా విధానాన్ని పరిశీలించుటలో భాగంగా చిత్తూరు రూరల్ మండలం దిగువ మాసపల్లిలో స్టాక్ యార్డ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇసుకను బుకింగ్ చేసుకునేందుకు రూపొందించిన విధానంను జిల్లాలో ఇసుక స్టాక్ యార్డు ల నందు సమర్థవంతంగా అమలు చేయాలని ఇందుకు మైనింగ్ రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇసుక ను ఆన్లైన్లో బుక్ చేసుకున్న ఒకటి లేదా రెండు పని దినాలలో ఇంటి వద్దకే ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లతో ఈ విధానం అమలుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్, జెసి...ఆన్లైన్ విధానంలో ఇసుక బుకింగ్ విధానంలో ఎటువంటి ఇబ్బందులు లేవని నిర్దేశించిన సమయానికి చేరుకొని తీసుకొని వెళ్లడం జరుగుతున్నదని ట్రాక్టర్ డ్రైవర్లు వివరించారు.స్టాక్ యార్డ్ నందు ఆన్లైన్ పోర్టల్ ద్వారా ఇసుక సరఫరా విధానంను పరిశీలించారు కలెక్టర్, జెసి. జిల్లా కలెక్టర్ వెంట చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, మైన్స్ డిడి ప్రసాద్ సంబంధిత అధికారులు కలరు.



# జిల్లాలోని గ్రీన్ అంబాసిడర్ కార్మికులను ఆదుకోవాలి

**- ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు విజ్ఞప్తి**



**చిత్తూరు -సూర్య వాస్తవం :**

చిత్తూరు జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి (సీ.ఈ.వో) రవి నాయుడుకి ఏఐటియుసి జిల్లా నాయకులు దాసరి చంద్ర వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు , ఏఐటీయూసీ జిల్లా నాయకులు దాసరి చంద్ర లు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వాహణ చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులను కొంతమంది రాజకీయ నాయకులకు తలవొగ్గి కొంతమంది అధికారులు 5, 10,15, 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులను పని నుండి తొలగించడం తో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు 25, 30 నెలల జీతం రాకపోయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా రోగాలు ప్రబలకుండా తమ ఆరోగ్యాలను క్షీణింప చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులను కొంతమంది రాజకీయ నాయకులు, అధికారులు చేస్తున్న విధానాల వల్ల కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. కొత్తగా వచ్చిన జిల్లా పరిషత్ సిఈఓ జోక్యం చేసుకొని స్వచ్ఛభారత్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఈఓ ని కలిసిన వారిలో ఏఐటీయూసీ చిత్తూరు నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కె .రమాదేవి ఉన్నారు.

# కామ్రేడ్ ఎ.బి.బర్ధన్ ఆశయాలను కొనసాగిస్తాం: సిపిఐ

**- కామ్రేడ్ ఎ.బి.బర్ధన్ శతజయంతి**



**చిత్తూరు -సూర్య వాస్తవం :**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎ . బి.బర్ధన్ శత జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు నియోజకవర్గం ఆధ్వర్యంలో ఎస్టీయూ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ ఎ.బి.బర్ధన్ చరిత్రను ఆయన చేసిన పోరాటాలను త్యాగాలను వివరిస్తూ బర్ధన్ ఆశయాలను కొనసాగించాలని సిపిఐ నాయకులు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఎ . బి బర్ధన్ బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కాకుండా కార్మిక వర్గానికి ఎనలేని కృషిచేసి కార్మిక వర్గ సమస్యల పైన నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహించిన ఘనత ఎ బి బర్ధన్ కు ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.సి. గోపీనాథ్, దాసరి చంద్ర ,కె విజయ గౌరీ, కే .రమాదేవి, బి.కుమారి, ఎ.జమ్మిలాబీ, నగర నాయకులు బి .మునుస్వామి వి.నాగరాజు, కె . హరినాథ్, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌కు సీఐ సుబ్రహ్మణ్యం బదిలీ



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** పుట్లూరు, యల్లనూరు మండలాల సీఐగా విధులు నిర్వహిస్తున్న సుబ్రమణ్యం అనంతపురం వి ఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు అనంతపురం రేంజ్ డీఐజీ షీమోషీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో చిత్తూరు జిల్లా వీఆర్ ఎస్పీలో ఉన్న సత్యబాబును కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## పామిడి సీఐను కలిసిన వైఎస్ఆర్ సీపీ నాయకులు



**పామిడి-సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి పోలీస్ స్టేషన్ నూతన సీఐగా పామిడి పోలీస్ స్టేషన్ కు వచ్చినటువంటి సి ఐ యుగంధర్, ని మర్యాదపూర్వకంగా కలిపిన పామిడి వైఎస్ఆర్సిపి నాయకులు పామిడి సూరి మీసాల రామచంద్ర గొర్ల సుంకన్న మాజీ డీలర్ రమణ చిన్న రంగనాయకులు, బోయ బాబు శీన వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు,

## అర్బన్ లింక్ రోడ్ పనులపై ప్రత్యేక దృష్టి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురంబ్యూరో-సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని ఎన్.హెచ్.42 అర్బన్ లింక్ రోడ్ పనులు త్వరితగతిన చేపట్టేలా ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఎన్.హెచ్.42 అర్బన్ లింక్ రోడ్ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఎన్.హెచ్.42 అర్బన్ లింక్ రోడ్ కు సంబంధించి నమాజ్ కట్టా మసీద్, నితిన్ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో ఎంత మేరకు భూసేకరణకు భూములు వెళ్తున్నాయో,రోడ్డు అలైన్మెంట్ ను జెసి పరిశీలించారు. నగరంలోని కి.మీ 0.000 నుండి 9.2000 వరకు ఎన్.హెచ్.42 యొక్క అర్బన్ లింక్‌లో రహదారి విస్తరణకు సంబంధించి ఇందులో సర్వే నెంబరు.1947/18, విస్తీర్ణం 12.761 సెంట్లు మరియు సర్వే నంబర్.2022/3ఎ2, షాపింగ్ కాంప్లెక్స్‌తో కూడిన 7.334 సెంట్లు సప్తగిరి సర్కిల్‌లోని ఈద్గా మసీదు (నమాజ్ కట్టా మసీదు)ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వసంతబాబు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసీల్దార్ హరికుమార్, నేషనల్ హైవేస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుకుటుంబానికి ఆర్థికసాయం



**పామిడి -సూర్య వాస్తవం:** మంగళవారం రోజున మృతి చెందిన రైతు సూర్యనారాయణ కుటుంబాన్ని జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ పరామర్శించారు. తాసిల్దార్ ఆఫీస్‌లో జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. భూమికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం విషయంలో తగు న్యాయం చేస్తామని మృతుని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంత్ బాబు, తాసిల్దార్ శ్రీధర్ మూర్తి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మునాగరాజు

## మృతుడు నాగరాజుకు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు నివాళి



**గుమ్మగట్ట-సూర్య వాస్తవం:**రాయదుర్గం పట్టణం శివారులోని గుమ్మగట్ట రోడ్డులో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందిన గుమ్మగట్ట మండలంలోని తాళ్ళకెర కృష్ణాపురం గ్రామానికి చెందిన నాగరాజు బౌతికగాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవశ్రీనివాసులు. బుధవారం ఉదయం రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి వెళ్లి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రాములవారి రథానికి నిప్పు పెట్టిన వ్యక్తి అరెస్ట్...

### -పూర్తి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం-సూర్య వాస్తవం:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన అనంతపురం జిల్లాలోని రాముడి రథం దగ్ధం కేసులో నిందితుడు చిక్కాడు. గ్రామంలో ఉన్న విభేదాల కారణంగా ఇలా చేసినట్టు తేల్చారు. అనంతపురం జిల్లా కనేకల్ మండలం హనకనహాళ్ గ్రామంలో రామాలయం రథానికి నిప్పు పెట్టిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రథానికి నిప్పు పెట్టినవారు ఎవరైనా సహించలేదని దర్యాప్తును ముమ్మరం చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ జగదీష్ అండ్ టీం 24 గంటల్లోనే రామాలయం రథానికి నిప్పు పెట్టిన నిందితులను అరెస్టు చేశారు. సెప్టెంబర్ 23న అర్ధరాత్రి సమయంలో అనంతపురం జిల్లా కనేకల్ మండలం హనకనహాళ్ గ్రామంలో గుర్తు తెలియని



వ్యక్తులు శ్రీరాముల వారి రథానికి నిప్పు పెట్టారు. మండపంలో భద్రపరిచిన ఉండగా దుండగులు ఈ పని చేశారు. తాళాలు పగులకొట్టి, మండపంలోకి ప్రవేశించి రథంపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. విషయం తెలుసుకున్న స్థానికులు మంటలు ఆర్పారు. అప్పటికే రథం ముందు భాగం కాలిపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో హుటాహుటిన గ్రామానికి చేరుకున్న జిల్లా ఎస్పీ జగదీష్ అండ్ టీం దర్యాప్తు ముమ్మరం చేశారు. దర్యాప్తులో పలు కీలక అంశాలు గుర్తించారు. హనకనహాళ్ గ్రామంలో శ్రీరాముల వారి రథాన్ని 2022లో ఎర్రస్వామి రెడ్డి బ్రదర్స్ సొంత డబ్బులు 20 లక్షలు ఖర్చు పెట్టి తయారు చేయించారు. ఇదే గ్రామస్తుల మధ్య విభేదాలకు కారణమైంది. ఆ విభేదాలతోనే రథానికి నిప్పు పెట్టారు.రాయదుర్గం సీఐ వెంకటరమణ ఎస్ఐ నాగ మధు ఆధ్వర్యంలో కేసు విచారించి వైసిపి కార్యకర్త బొడిమల్ల ఈశ్వర రెడ్డిని అరెస్టు చేశారు. బొడిమల్ల ఈశ్వర రెడ్డిని పోలీస్ కస్టడీకి తీసుకొని విచారిస్తే సహాయం చేసిన వారి వివరాలు తెలుస్తాయని అంటున్నారు. ఆ వ్యక్తిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.



# దేశంలోని అన్ని జిల్లాలతో మన జిల్లా పోటీపడాలి

### - దేశంలోనే పీఎంశ్రీ అమలులో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి
### - పీఎం శ్రీకి ఎంపికైన పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి
### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం బ్యూరో-సూర్య వాస్తవం:** పీఎంశ్రీ అమలులో దేశంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పీఎం శ్రీ (పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకంపై సంబంధిత అధికారులతో కన్వర్జెన్స్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ అమలులో దేశంలోని 700 జిల్లాలతో మన జిల్లా పోటీపడాలని, ఎలాంటి ప్రమాణాలతో పనిచేస్తే జిల్లాను ముందంజలో నిలపవచ్చో ప్రతి ఒక్కరూ ఆలో చించాలన్నారు. జిల్లాలో 1,741 పాఠశాలలుండగా, అందులో పీఎంశ్రీ కింద 42 పాఠశాలలను గుర్తించడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలల్లోనూ తాగునీరు, మరుగుదొడ్లు, బాలికల మరుగుదొడ్లు, శానిటరీ ప్యాడ్స్, ఫర్నిచర్, సైన్స్ ల్యాబ్/ ఫిజికల్ /కెమిస్ట్రీ / బయాలజీ ల్యాబ్ ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, కంప్యూటర్ ల్యాబ్/ ఐసిటి ల్యాబ్, స్మార్ట్ క్లాస్ రూమ్స్, లైబ్రరీ, అటల్ టింకరింగ్ ల్యాబ్, స్కిల్ ల్యాబ్, స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఏర్పాటు లాంటి 21 రకాల వసతులను తప్పనిసరిగా కల్పించాలన్నారు. యుడైస్ ప్రొఫైల్ అప్డేషన్ లో ముందు ఉండడం పట్ల డీఈఓని అభినందించారు. కష్టపడి పనిచేస్తున్న అధికారులకు తమ సహకారం అందిస్తామన్నారు. విద్యాశాఖ అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని, పీఎంశ్రీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన మరింత



మెరుగుపరచాలన్నారు. అన్ని పీఎంశ్రీ పాఠశాలల్లో ఉపాధి హామీ కింద ప్లేగ్రౌండ్స్‌లలో రాళ్లను తొలగిం చాలని డ్వామా పిడిని ఆదేశించారు. అన్ని చోట్ల సోలార్ పవర్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని, నిరంత రాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఏపీఎ స్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థులకు హెల్త్ చెకప్ రెగ్యులర్‌గా చేయాలని, బాల స్వస్థ్య, కిషోర్ స్వస్థ్య, కార్యక్రమాలను నిర్వహించాలని అదనపు డిఎంహెచ్ఓకు సూచించారు. పీఎంశ్రీ పాఠశాలల్లో డిఎఫ్ఓ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ కార్య క్రమాలు చేపట్టాలని, పాఠశాల స్థాయిలో స్కిల్ ఎడ్యు కేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్‌ని ఆదేశించారు. అన్నిచోట్ల ఒకేషనల్ ఎడ్యుకేషన్ యాక్టివిటీలు చేపట్టాలని డివిఈవోని, అన్ని పాఠశాలలపై మానిటర్ చేయాలని, అధికారులతో డిసిఓ సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఆయా శాఖల అధికారులతో పీఎం శ్రీకి సంబంధించి వాట్సాప్ గ్రూప్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాను ముందంజలో నిలపాలనే గట్టి ధ్యేయంతో అధికారులంతా ఉండాలని, ఇందుకోసం మానసికంగా సిద్ధం అయితే ఏదైనా సాధించ వచ్చున్నారు. పీఎం శ్రీ పాఠశాలల్లో అభివృద్ధి పనుల కోసం అవసరమైతే సిఎస్ఆర్ నిధులు ఉపయోగించుకోవాలన్నారు. అన్ని చోట్లా నాణ్యమైన టీచర్లు ఉండాలని, వారు ఉత్తమ విద్యా బోధన విద్యా ర్థులకు బోధించాలని, వారంతా వారి కేటాయించిన క్వార్టర్లలో ఉండాలని, క్వార్టర్లను బాగు చేయాలన్నారు. టీచర్లకు దిశా నిర్దేశం బాగా చేయాలని, వారు నాణ్యమైన బోధన చేసేలా పురోగతి సాధించాలని ఎంఈఓలను ఆదేశించారు. విద్యార్థులతో స్పోర్ట్స్ ఆడించాలని, ఆటలు ఆడించడం ద్వారా పిల్లలు బాగా చదివి ఫలితాలు ఉత్తమంగా వస్తాయని, పిఈటిలు, పీడీలు కష్టపడి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీసి నాగరాజు, డీఈవో వరలక్ష్మి, డ్వామా పిడి విజయలక్ష్మి, డిసిఓ మురళీకృష్ణ, డివిఈవో వెంకటరమణ నాయక్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, అడిషినల్ డిఎంహెచ్ఓ డా.సుజాత, ఎపిఎస్ఎస్డిసి డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, ఏపీ బీసీడబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్స్ కన్వీనర్ ప్రిన్సిపల్ సంగీత కుమారి, అన్ని మండలాల ఎంఈఓ -2 లు, తదితరులు పాల్గొన్నారు.





## టాక్సీ డ్రైవర్ల అధ్యక్షునిగా కసందుల రామాంజనేయులు ఎన్నిక...

**రాయదుర్గం -సూర్య వాస్తవం :** రాయదుర్గం పట్టణంలోని గత 15 సంవత్సరాల నుండి కుటుంబ పోషణ కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే డ్రైవర్ల నూతన కమిటీ మధ్యాహ్నేశ్వర స్వామి దేవాలయంలో ఏకగ్రీవంగా డ్రైవర్ల సమక్షంలో బుధవారం ఎన్నికలు జరిగాయి. రాయదుర్గం పట్టణం సమీపంలోని శ్రీమధ్యనేశ్వర స్వామి దేవాలయంలో రాయదుర్గం పట్టణంలోని టాక్సీ డ్రైవర్లు నూతన కమిటీ నిర్వహించారు. రాయదుర్గం తాలూకా టాక్సీ అధ్యక్షులుగా కోతి గుట్ట కసందుల రామాంజ నేయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా భాషా, కోశాధికారిగా కిరణ్, సెక్రెటరీగా పరమేష్, జాయింట్ సెక్రెటరీగా రమేష్ ను ఎన్నుకున్నట్లు నూతన కమిటీ సభ్యులు తెలిపారు. వీరితోపాటు కమిటీలో ఈసీ మెంబర్లుగా కొంతమంది డ్రైవర్లు ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ టాక్స్ అధ్యక్షులు కసందుల రామాంజనేయులు మాట్లాడుతూ... కుటుంబ పోషణ కోసం రాత్రింబవలు అహర్నిశలు డ్రైవర్ వృత్తిని నమ్ముకుని ప్రాణాల సైతం లెక్కచేయకుండా అహర్నిశలు సమిస్తున్న డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడానికి ఈ నూతన కమిటీలో నన్ను అధ్యక్షునుగా ఎన్నుకున్న డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాయదుర్గం పట్టణంలోని డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే లక్ష్యంగా కృషి చేయడమే ప్రధాన కర్తవమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకాంతరెడ్డి , అవిస్, తిప్పేస్వామి, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం టాక్సీ డ్రైవర్ యూనియన్ లో ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొని టాక్సీ యూనియన్ కు అండగా నిలబడాలని డ్రైవర్లకు నూతన అధ్యక్షులు పిలుపునిచ్చారు.

## గుమ్మగట్ట 'పొలం పిలుస్తోంది'

**గుమ్మగట్ట -సూర్య వాస్తవం:** గుమ్మగట్ట మండల పరిధిలోని గ్రామ సచివాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని సహాయ వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్ , రైతు శిక్షణ కేంద్రం ఏ డి ఏ లక్ష్మణ్ నాయక్ ఎం ఏ ఓ నిర్మల్ కుమార్ , సెరికల్చర్ ఎస్ ఓ ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గుమ్మగట్ట గ్రామానికి చెందిన కూరాకుల మల్లేశప్ప , అనంత్ రెడ్డి,రైతు పొలాన్ని సందర్శించి వేరుశనగ, కంది పంటలను పరిశీలించడం జరిగింది అని, వేరుశనగ పూత దశలో ఎకరాకు నాలుగు బస్తాలు జిప్సం వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. అలాగే కంది పంటలో పూత దశలో పురుగు నివారణ కోసం ఇమామెక్టిన్ బెంజోయేట్ గ్రాము లీటరుకు పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు.

సోమశేఖర్, రైతుకు చెందిన వరి పొలాలను పరిశీలించి, ఆకు ముడుత నివారణకు క్లోరిపైరీఫోస్ 2ఎంఎల్ లీటరుకు పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. అలాగే రైతు శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు వేరుశనగ పంటలో తీసుకోవాల్సిన మెలకువలు తెలియజేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరి మల్లప్ప , గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, గ్రామ రైతుల, సిద్ధ లింగప్ప, ఈ నాగరాజు, వి లోకేష్ చాకలి రామాంజనేయులు, వన్నూరు స్వామి,సోమశేఖర్, అప్పన్న, బొమ్మ శంకరప్ప, యశోదర, చురుకుగా పాల్గొని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది అని తెలిపారు.





## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**పులివెందుల -సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను మున్సిపల్ కమిషనర్ రాముడు బుధవారం ఉదయం పరిశీలించారు. అన్న క్యాంటీన్లో ఉన్న ఆహార పదార్థాలను ఆయన పరిశీలించి అక్కడ ఉన్నటువంటి ప్రజల ఆహార పదార్థాలు ఎలా ఉన్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్లను మళ్లీ ప్రారంభించారని వీటిని పేద ప్రజలు సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఎక్కడ చూసినా అధిక ధరలతో ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారని అన్న క్యాంటీన్లో అతి తక్కువ ధరలకు దొరికే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం అన్నంను సద్వినియోగపరచుకోవాలన్నారు. ఆయన నిర్వాహకులతో మాట్లాడుతూ క్యాంటీన్లో పరిశుభ్రత పాటించాలని నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందివ్వాలని కమిషనర్ పేర్కొన్నారు.

## వేములలో ‘ఇది మంచి ప్రభుత్వం’



**పులివెందుల -సూర్య వాస్తవం:** ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి పేర్కొన్నారు. వేముల గ్రామం లో బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పథకాలను అమలు చేస్తూ ప్రజల అభ్యున్నతికి దోహద పడుతుందన్నారు. ముఖ్యంగా ఎన్నికల హామీల భాగంగా మెగా డీఎస్సీతో పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. అదేవిధంగా పింఛన్లను ఒకేసారి ఒక వెయ్యి రూపాయలు పెంచి 4000 రూపాయలకు ఇవ్వడం జరిగిందన్నారు. పేదల కోసం ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ను పునర్ ప్రారంభించడం జరిగిందన్నారు. వందరోజుల పాలనలో సీఎంతో పాటు నాయకులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వేముల గ్రామం లో ఇంటింటికి వెళ్లి వందరోజుల పాలనపై ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేసి చేసి అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీకాంత్ రెడ్డి ,ఎంఆరో ఓ ఇందిరా రాణి, సెక్రెల్చర్ ఆఫీసర్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి,టీడీపి లీడర్ పేర్ల శేష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికి తీసేందుకే ప్రతిభా పరీక్షలు

### -డివిఎస్ సత్యకుమార్



**వీరబల్లి -సూర్య వాస్తవం :** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డివిఎస్ కుమార్ అన్నారు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమకాలీన సమాజంలోని సంఘటనలని, మూఢనమ్మకాలని, విద్యార్థుల యొక్క సాధారణ పరిజ్ఞానాన్ని పరిశీలించేందుకు ఈ ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నట్టు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ కొండయ్య



**వీరబల్లి -సూర్య వాస్తవం:** సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎన్ కొండయ్య అన్నారు బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎన్ కొండయ్య మాట్లాడుతూ... వైద్యులు షిఫ్ట్‌లో ఉన్నందున ప్రజలకు వైద్య నిమిత్తం వచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది జరగకుండా వైద్య సేవలు అందిం చాలని ఆరోగ్య కేంద్ర సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుధాకర్ యు డి సి సుజిత్ మరియు ల్యాబ్ టెక్నీషియన్ కల్పనా, ఫార్మసిస్ట్ కృష్ణయ్య స్టాఫ్ నర్సులు హసీనా రాజేశ్వరి పాల్గొన్నారు.

# ముగిసిన మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాలు

- భూమిరెడ్డి రవికళ్యాణ్ ను మెమెంటోతో సత్కరించిన యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే.కృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ వైవియు సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి




**మైదుకూరు -సూర్య వాస్తవం :** కడప జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గత 15 రోజులుగా మాదకద్రవ్యాల నిర్మూలన పై కరపత్రాల ద్వారా స్టిక్కర్స్‌ల ద్వారా సమాజం వైపు స్కూళ్లలో కళాశాలలో అవగాహన కల్పిస్తూ మాదక ద్రవ్యాల వాడకం వల్ల నష్టాలను వివరిస్తూ యువతను చైతన్య పరిచినందుకు యోగి వేమన విశ్వ విద్యాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమం నిర్వ హించగా ఇందులో ముఖ్యఅతిథిగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్, యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే.కృష్ణారెడ్డి మాద కద్రవ్యాల నిర్మూలనపై విశ్వ విద్యాలయ విద్యార్థులతో మాట్లాడుతూ విశ్వ జ్ఞాన సమకార్జున మీ లక్ష్యం కావాలని చెడు అలవాట్లు దరిదాపులోకి రాని వద్దని మత్తు అలవాటు ఉన్న వారిని సమాజం అసహ్యించు కుంటుందని శరీరంలో ఉండే అవయవాలు దెబ్బతింటాయని పొరపాటున కూడా మాదకద్రవ్యాల జోలికి వెళ్లకూడదని డ్రక్స్ వల్ల జీవితాలు దరిద్రంగా మారుతాయి అని తెలిపారు. మాదక దవ్యాల నిర్మూలనపై 15 రోజులు కార్యక్రమాన్ని ముగించుకున్న స్వచ్ఛంద సేవా సంస్థలకు వచ్చిన అతిథుల మధ్య సన్మానించడం జరిగింది. అందులో భాగంగా మైదుకూరులోని శ్రీవెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాయిన్ సెక్రెటరీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు మెమొంటో అందజేసి అభినందనలు తెలియజేసిన యోగి వేమన విశ్వ విద్యాలయ ఉపకులపతిఆచార్య కే.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి,రమ మైండ్ క్లినిక్ వ్యవస్థాపకులు డా.డాక్టర్ వెంకట్రామ్, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ లక్ష్మీ తులసి, నెహ్రూ యువ కేంద్రం యూత్ ఆఫీసర్‌కే మణికంఠ, ఎన్ఎస్ఎస్ వైవియు సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి, స్వచ్ఛంద సేవ సంస్థల మధ్య మెమొంటో తో సత్కరించడం జరిగింది.



# గంజాయి విక్రయించే ముఠా అరెస్ట్

-రూ.60 వేల విలువైన మూడు కిలోల గంజాయి సీజ్..
- డీఎస్పీ కొండయ్య నాయుడు



**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం :** గంజాయి విక్రయించే ముఠాను ముదివేడు పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి డి.ఎస్.పి దర్బార్ కొండయ్య నాయుడు సమక్షంలో సీఐలు రమేష్, కళా వెంకటరమణ, ఎస్సై దిలీప్ కుమార్‌లు అరెస్ట్ చూపారు. ఈ సందర్భంగా అరెస్టుకు సంబంధించి డిఎస్పీ కొండయ్య నాయుడు తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండలం, రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద పలువురు వ్యక్తులు గుంపులుగా ఉన్నట్లు ముదివేడు పోలీసులకు సమాచారం వచ్చింది. అప్రమత్తమైన ఎస్సై దిలీప్ కుమార్ సిబ్బందితో వెళ్లి అక్కడ ఉన్న గుంపు పై దాడి చేసి పట్టుకున్నారు. అందులో ఒక వ్యక్తి పరారు కాగా 14 మంది పట్టుబడ్డారు. వారి వద్ద ఉన్న సంచులను పరిశీలించగా అందులో గంజాయి ప్యాకెట్లు దొరకడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో కలకడ మండలం, బంగారువాండ్ల పల్లె చెందిన పఠాన్ గనిసాబ్ వద్ద నుంచి తాము గంజాయిని తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైంది. అయితే ప్రధాన ముద్దాయి గనిసాబ్ పరారు కాగా గంజాయి వినియోగిస్తూ, సరఫరా చేస్తున్న 14 మంది పట్టుబడ్డారు. వీరందరూ మదనపల్లె, బి.కొత్తకోట, వాల్మీకిపురం, కురబలకోట ప్రాంతాలకు చెందిన వారే కావడం గమనార్హం. పట్టుబడిన హరినాథ్ (27), మేనుపడి రమేష్(30), షేక్ సైద్ బాషా(26), ఎర్రబల్లి రవి కిరణ్(22), గెంతోల్ల శ్రీనాథ్(35), సురేష్(37), గుంటిమడుగు షాకిరుల్ల(23), షేక్ ఫహాద్(25), షేక్ అబ్దుల్ రషీద్(26), షేక్ సయ్యద్ భాష(25), షేక్ కమల్ భాష(49), మేకల ఖాదర్ బాషా(70), షేక్ మహబూబ్ సాబ్(55), పఠాన్ బావాజీ సుహేల్ (40) లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కొండయ్య నాయుడు మాట్లాడుతూ మదనపల్లి కేంద్రంగా గంజాయి సరఫరా జరుగుతోందని ముఖ్యంగా ఎలక్ట్రిషన్స్, పెయింటర్స్, భవన నిర్మాణ కార్మికులు గంజాయి కి అలవాటు పడి వినియోగిస్తూ సరఫరా చేస్తున్నారన్నారు. వీరికి వైజాగ్, ఒరిస్సా ప్రాంతాల నుంచి గంజాయి సరఫరా జరుగుతోందని దీనిపై నిఘా పెట్టామన్నారు. గంజాయి సేవించేవారు కళాశాలలు, మరికొన్ని ప్రాంతాలను టార్గెట్ గా చేసుకొని యూత్ ను గంజాయికి అలవాటు చేస్తున్నారని, ఇలాంటి వారిపై ఉక్కుపాదం మోపి అణచివేస్తామన్నారు. గంజాయి నిందితులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కలకడ ప్రాంతానికి చెందిన షేక్ పఠాన్ గని సాబ్‌ను ప్రధాన సూత్రదారుడిగా గుర్తిం చామని, గతంలో కూడా మదనపల్లి మండలం, కోళ్ల బైలు ప్రాంతంలో 14 మంది గంజాయి నిందితులు పట్టుబడగా వారు కూడా షేక్ గని సాబ్ నుంచే గంజాయి సరఫరా అయినట్లు వెల్లడించారని తెలిపారు. ప్రధాన ముద్దాయి గని సాబ్ పై అన్ని కోణాల్లో, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గాలింపు చర్యలు చేపట్టామని, అతన్ని వెంటనే పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామన్నారు. ముఖ్యంగా యువత గంజాయి కి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎవరైనా గంజాయి సాగు చేయడం, సరఫరా, వినియోగిస్తున్నట్లు తెలిస్తే తమకు రహస్యంగా సమాచారమందించి గంజాయిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## పొలం పిలుస్తోందికార్యక్రమాన్ని రైతులుసద్వినియోగం చేసుకోండి

### - వ్యవసాయ అధికారి అమర్నాథ రెడ్డి

**దువ్వూరు- సూర్య వాస్తవం :** పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసు కోవాలని దువ్వూరు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కృష్ణం పల్లె ,ఐ బయనపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వ్యవ సాయ రంగంలో చీడ, పీడలను తట్టుకునే వంగడాలను రైతుల వాడడం వల్ల అధిక దిగుబడులను సాధించవచ్చునని తెలిపారు. నూతన పద్ధతులను అవలంభించడం వల్ల సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారిస్తే రైతులు తక్కువ ఖర్చుతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయవచ్చునని తెలిపారు. అందు బాటులో ఉన్న సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులు ఆసక్తి పెంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమం మండలంలో అన్ని పంచాయితీల్లోనూ ఉదయం, సాయంత్రం వేలల్లో అక్టోబర్ 30వరకు పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరువ చేయడం, ఉద్యానశాఖ, డ్రిప్పు ,స్ప్రింకర్ల పథకాల పై అవగాహన కల్పించడంతోపాటు, తదితర అంశాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల అగ్రి కల్చర్ అసిస్టెంట్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా- ఐదుగురికి గాయాలు





**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం:** ప్రయాణికుల ఆటో అదుపుతప్పి బోల్తాపడ్డ ఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడినట్లు మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపారు. సీఐ కథనం మేరకు.. మదనపల్లి శివాజీ నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ మహేష్ 30 ఆటో నడుపుకుని జీవనం సాగిస్తున్నాడు.

ఈ క్రమంలో చీకిల గుట్టకు చెందిన రూప 27, వరలక్ష్మి 24, రెహనా 50, సోనీ 23లు కర్ణాటకలోని ఓ బ్యాంకులో లోను తీసుకోవడానికి బుధవారం మహేష్ ఆటోను బాడుగకు మాట్లాడుకుని కర్ణాటక కు వెళ్లారు. అక్కడ పని ముగించుకుని తిరిగి అదే ఆటోలో స్వగ్రామమైన మదనపల్లికి వస్తుండగా, మార్గమధ్యంలోని బెంగుళూరు రోడ్డు చీకలబైలు గ్రామం, బార్లపల్లె వద్ద ఆటో కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఐదుగురిని వెంటనే 108 వాహనములో స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన చిత్తూరు జిల్లా ఎస్పీ

**చిత్తూరు -సూర్య వాస్తవం :** సర్కిల్ ఆఫీస్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులనుచిత్తూరు జిల్లా ఎస్పి క్షుణ్ణంగా పరిశీ లించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి. డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీ.ఆర్., పి.సి తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్



ను, కేసు డైరీ , రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్‌లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థ వంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద, హెూటల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి , పగలు బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, 174 సీ.ఆర్., పి.సి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, తాలుకా ఎస్. ఐ. జి.రమేష్ బాబు , సిబ్బంది పాల్గొన్నారు.



# పరిసరాల శుభ్రత.. అందరి బాధ్యత...

**-కమిషనర్ నరసింహ ప్రసాద్**
**- నగరంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు**

**చిత్తూరు -సూర్య వాస్తవం :** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని.. ప్రధానంగా జన సంచారం ఎక్కువగా ఉండే మార్కెట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. స్వచ్ఛతాహీ సేవ - 2024 కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉదయం చర్చి వీధిలోని కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్.. పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, స్థానిక దుకాణదారులతో కలిసి పారిశుధ్య పనులు చేశారు. మార్కెట్లో అపరిశుభ్రంగా ఉన్న గోడకు తెల్ల పెయింట్ వేశారు. అనంతరం కమిషనర్ కూరగాయల మార్కెట్, చేపల





మార్కెట్ పరిసరాలను పరిశీలించారు. దుకాణ ాదారులతో మాట్లాడారు. దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చేపలు మార్కెట్లో తనిఖీలు చేశారు. చేపలను నిల్వ చేయకుండా ఎప్పటికప్పుడు తాజాగా తప్పించుకోవాలని, దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వ్యాపారస్తులకు సూచించారు. మార్కెట్లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ శుభ్రంగా ఉంచాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. మార్కెట్లో ప్రస్తుతం జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు తీరుపై ఆరా తీశారు. కాలువల్లో వ్యర్థాలు వేయకుండా చూడాలని, నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, సారిటరీ ఇన్స్పెక్టర్లు లోకనాథం, నరసింహ, పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు. నగర కమిషనర్ పి.నరసింహ బుధవారం ఉదయం నగరంలో పలు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. దర్గా సర్కిల్, సీబీఐ రోడ్డు, కణ్ణన్ కళాశాల మైదానంలో జరుగుతున్న పరిస్థితి కార్యక్రమాలను పరిశీలించారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు...

- **ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
- **ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**
- **"ఇది మంచి ప్రభుత్వం" సభలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు -సూర్య వాస్తవం :** చిత్తూరు నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా. అందుకే అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తున్నా. రానున్న రోజుల్లో చిత్తూరు నగరంలోని ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటానని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల ప్రజాపాలనను పురస్కరించుకొని బుధవారం బిఎస్ కణ్ణన్ ప్రభుత్వ కళాశాల మైదానంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిత్తూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న



సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో స్థానిక నాయకులు, అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. నగరంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతోపాటు ఇతర సంక్షేమ ఫలాలను రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ అందించేలా కృషి చేస్తానన్నారు. పారిశ్రామికపరంగా, సాఫ్ట్వేర్ రంగంలో, మౌలిక సదుపాయాలు రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని.. ఆయన ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరుగుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని రానున్న మూడు నాలుగు నెలల్లో పుర్తిస్థాయిలో అమలు చేయటం జరుగుతుందన్నారు.

**మీ సమస్యలు చెప్పండి..**

సమావేశంలో భాగంగా.. హాజరైన మహిళలతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడారు. స్థానికంగా నెలకొన్న ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పలు ప్రాంతాల్లో నీటి సమస్య, రోడ్లు కాలువల నిర్మాణం, బస్సు సర్వీసులు, టిడ్కో గృహాలు, పింఛన్లు వంటి సమస్యలను మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మహిళల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే.. అందరి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. షావుకారుపేటలో మూడు రోజుల్లో బోరు తోవ్విస్తామని హామీ ఇచ్చారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో సత్వరం చర్యలు తీసుకుంటామన్నారు. స్వయంగా ఎమ్మెల్యే ముందుకొచ్చి తమ సమస్యలు అడగడంతో మహిళలు సంతోషంతో వర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో భాగంగా నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ గడిచిన వంద రోజుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ మేయర్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇందు మాట్లాడారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, కార్పొరేటర్లు, కో - ఆప్షన్ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, నగరపాలక అధికారులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.







# సంక్షోభంలోనూ సంక్షేమం

**శాంతిపురం -సూర్య వాస్తవం :** చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంక్షోభంలోను సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుంజార్లపల్లి, తుమ్మిసి, నడింపల్లి, చిన్నారిదొడ్డి సి.బండపల్లి గ్రామ పంచాయతీలలో ఆ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం 100 రోజులలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. శాంతిపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం పెన్షన్ 1000 రూపాయలను పెంచుతామని ఐదు సంవత్సరాలు పట్టిందని, నిరుద్యోగ యువతకు డీఎస్సీ ఇస్తామని మోసపూరితమైన హామీలు ఇచ్చి మాటలు మార్చారని అని అన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 3000 రూపాయల పెన్షన్ను 4000 వేల రూపాయలకు పెంచి ఇంటి వద్దకే పెన్షన్లు ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని తెలిపారు.డీఎస్సీ ద్వారా 16,437 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. పేదప్రజల ఆకలి తీర్చేందుకు 175 అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించడం, ప్రతినెల 1వ తారీకున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టారని ఆయన ఈ సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల అభివృద్ధి అధికారి ఏ.ఆర్. కుమార్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జని, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగరాజు, మాజీ ఏఎంసి నాగరాజు, సింగిరి శ్రీనివాసులు, ఈ రమేష్, చంద్ర, ఆర్.ఎస్ మని, అనసూయ, సుగుణమ్మ, చలపతి,బూత్ ఇంచార్జ్,యూనిట్ ఇన్చార్జ్, ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ ర్యాలీ






**చిత్తూరు -సూర్య వాస్తవం :** ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం చిత్తూరులో మురకంబట్టు ఆర్ వి ఎస్ నగర్ శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్యానికి ఫార్మసిస్టులు చేస్తున్న కృషి పై అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ నిర్వహించారు. కాలేజీ చైర్మన్ రావూరి వెంకటస్వామి వైస్ చైర్మన్ రావూరి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో కళాశాల చెందిన విద్యార్థిని విద్యార్థులు చిత్తూరులో కలెక్టర్ బంగ్లా నుంచి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆరోగ్యానికి ఫార్మసిస్టులు చేస్తున్న కృషి పై మందుల మార్గదర్శకులు ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులు కృషి అపారం సరైన మందులు సరైన సమాచారం ఫార్మసిస్టులకు మాత్రమే సాధ్యం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిశ్వరి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ గోపి జన్మదిన వేడుకలు




**బంగారుపాళ్యం -సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాలెం మండలం కరిడి వారి పల్లెకు చెందిన పూతలపట్టు నియోజవర్గం 10టీవీ రిపోర్టర్ వి. గోపి 47వ జన్మదిన శుభాకాంక్షలు తన స్నేహితుల మధ్య ఆనందంగా జరుపుకున్నారు.గోపి పుట్టినరోజుసందర్భంగాస్నేహితుల మధ్య ఊటీ కాఫీ డే నందు కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు జె. సురేంద్ర, రాష్ట్ర వైఎస్ఆర్టిఎఫ్ ప్రధాన కార్యదర్శి పొన్నేరి దామోదరం, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గ సివిఆర్ రిపోర్టర్ పాల్యం చిరంజీవి, ఎన్ ఎస్ టి వి రిపోర్టర్ బాలాజీ, సూర్య రిపోర్టర్ నాగరాజ్ , పబ్లిక్ టుడే న్యూస్ రిపోర్టర్ కిరణ్, మండల విప్ హేమచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నూతన పెట్టుబడులకు అవకాశం

**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి**

భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నిర్వహించిన కీలక సదస్సుతో మౌలిక వసతుల రంగంలో వృద్ధి, నూతన పెట్టుబడుల అన్వేషణకు, పెట్టుబడుల్లో భాగస్వామ్యానికి మంచి అవకాశం లభించినట్లైందని రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు మౌలిక వసతుల శాఖ మంత్రి బీ.సీ జనార్ధన్ రెడ్డి అన్నారు. విశాఖలో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల సదస్సులో మంత్రి నారా లోకేష్ తో పాటు మంత్రి బీ.సీ జనార్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐఐ సదస్సును ఉద్దేశించి ప్రసంగించిన మంత్రి బీ.సీ జనార్ధన్ రెడ్డి జాతీయ, రాష్ట్ర స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలబడుతోందన్నారు. దేశంలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా 5 ట్రిలియన్ ఎకానమీ సాధించడం జరుగుతోంది. దేశంలో మౌలిక సదుపాయాల రంగంలో త్వరితగతిన వృద్ధి, అంతర్జాతీయ పోటీని తట్టుకుని నిలబడి ముందుకు సాగుతూ జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలోనూ కీలక పెట్టుబడులు సాధించేందుకు, ఒక మోడల్ స్టేట్ గా నిలిచే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.. ముఖ్యంగా ఎయిర్ పోర్టులు, రోడ్లు, విశాఖ – చెన్నై పారిశ్రామిక కారిడార్, హైదరాబాద్ – చెన్నై పారిశ్రామిక కారిడార్, చెన్నై– బెంగళూరు పారిశ్రామిక కారిడార్లు మరియు గ్రీన్ పోర్టుల అభివృద్ధిలో మౌలిక సదుపాయాల కల్పనే రాష్ట్రాన్ని ముందుండి నడిపిస్తోందన్నారు.

లాజిస్టిక్స్, ఎకనామిక్ కారిడార్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్ కు గొప్ప అవకాశాలున్నాయని 973 కి.మీ సుధీర్ఘ కోస్తా తీర ప్రాంతంతో రాష్ట్రంలో అపారమైన అవకాశాలు కల్పిస్తోందన్నారు. రూ. 17,605 కోట్ల పెట్టుబడితో రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడు, కాకినాడ గేట్ వే పోర్టులతో పాటు కొత్తగా 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మల్టీమోడల్ లాజిస్టిక్స్ తో కూడిన పోర్టులు మరియు ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్ కారిడార్ లు అమల్లోకి రావడం ద్వారా లాజిస్టిక్స్ వ్యయాన్ని భారీగా తగ్గించడం ద్వారా భారతదేశం అంతర్జాతీయంగా పోటీ పడే స్థాయికి ఎదిగిందన్నారు.. నేడు జీడీపీలో సుమారుగా 14 % గా ఉన్న మన లాజిస్టిక్స్ వ్యయాన్ని 8% తగ్గించుకోవడం ద్వారా మనం అంతర్జాతీయ మార్కెట్ లో పోటీ పడగలుతున్నామన్నారు.




పోర్టుల అభివృద్ధి ద్వారా లాజిస్టిక్స్ ను మెరుగుపరచుకోవడం, ఖర్చును తగ్గించుకోవడం ద్వారా మనం అంతర్జాతీయ వ్యాపారంలో పోటీ పడగలుగుతున్నాం. ప్రస్తుతం దేశంలో ఆంధ్రప్రదేశ్ పోర్టుల అభివృద్ధిలో మారిటైమ్ హబ్ గా ఉందని, ఎయిర్ పోర్టులను ప్రాంతీయ, అంతర్జాతీయంగా అనుసంధానించడంలో గణనీయమైన పురోగతి సాధించడం ద్వారా ప్రయాణీకులు, కార్గో రవాణాలో ప్రముఖ పాత్ర పోషిస్తోందని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రభుత్వానికే తలమానికమైన ప్రాజెక్టు.. దీన్ని పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎయిర్ కనెక్టివితో పాటు, ప్రయాణీకులు రద్దీ, కార్గో లాజిస్టిక్స్ ను గణనీయంగా పెంచవచ్చని తెలియజేశారు. కార్గో లాజిస్టిక్స్ ను గణనీయంగా పెంచడంతో పాటు సమగ్రంగా గ్లోబల్ మార్కెట్ విశ్లేషణకు గేట్ వ్ గా భోగాపురం విమానాశ్రయం పనిచేస్తుందన్నారు. అలాగే ముఖ్యమంత్రి నేతృత్వంలో ఎయిర్ పోర్టులకు మౌలిక సదుపాయాలను కల్పించడం మీద దృష్టి పెట్టడంతో పాటు అదనంగా వాటిని అప్ గ్రేడ్ చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. భవిష్యత్తు ఎయిర్ ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణం చేపట్టడం ద్వారా.. రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఎవియేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో నూతన పెట్టుబడులు సాధించడానికి సంబంధించి నేడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నామని, పెట్టుబడులకు సంబంధించి సాంప్రదాయ పద్దతులను భిన్నంగా అనేక కొత్త విధానాల్లో పెట్టుబడులు పొందాల్సిన పరిస్థితి నేడు ఉందన్నారు. పీపీపీ వంటి వినూత్న విధానాలను ఇప్పటికే రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల వంటి రంగాల్లో అమలు చేస్తున్నామని, తద్వారా కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని సులభతరం చేస్తోందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడానికి పట్టణ మౌలిక సదుపాయాలు, గృహనిర్మాణం రంగంలోనూ ప్రత్యేకంగా దృష్టిసారించాల్సిన అవసరం మన మీద ఉందన్నారు. విశాఖ ఎంపీ భరత్, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సీఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి సెప్టెంబర్ 25:** ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం నంద్యాల నియోజక వర్గంలోని అయ్యలూరు మెట్ట గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం – ప్రజా వేదిక కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు అయిన సందర్భంగా అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర 2047 పేరుతో పకడ్బందీ ప్రణాళిక రూపొందిస్తోందన్నారు. అమరావతిలో వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో వున్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా వరద బాధితులకు అండగా నిలబడి ఒక తండ్రిలా ప్రజల్ని కాపాడారని గుర్తు చేశారు. గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తు.చ తప్పకుండా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం అండగా ఉండి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు. ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉన్నంతవరకు రాష్ట్రంలో ఆదర్శ పాలన కొనసాగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ



దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు ఆంధ్ర రాష్ట్రం ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి దిశలో పయనించేందుకు ప్రభుత్వం చర్యలుతీసుకుంటోందన్నారు. విజయవాడలో ఇటీవల సంభవించిన వరదల కారణంగా నిరాశ్రయులైన బాధితులనుఆదుకునేందుకు అనేకమంది ముందుకు వచ్చి సీఎం సహాయనిధికి విరాళాలు ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులలో చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. స్వర్ణాంధ్రఏ2047 దార్శనిక పత్ర రూపకల్పనలో భాగంగా క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తున్నామని ప్రజలందరూ సహకరించి అభివృద్ధి ప్రణాళికలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఇది మంచి ప్రభుత్వంలో భాగంగా స్వర్ణాంధ్ర కరపత్రాలు, స్టిక్కర్లను ప్రతి ఇంటికి సచివాలయాల సిబ్బంది ద్వారా చేరవేస్తున్నామన్నారు. అంతకుముందు మంత్రి, జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు డప్పు, వాయిద్యాలతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం అయ్యలూరు మెట్ట ప్రాంత నివాసి కొమ్ము రమణారెడ్డి వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి 15,000 రూపాయల నగదు మొత్తాన్ని మంత్రికి అందజేశారు. పిదప రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ ఇది మంచి ప్రభుత్వ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో మల్లికార్జున రెడ్డి, తహశీల్దార్ ప్రియదర్శిని, ఎంపీడీవో సుగుణశ్రీ, అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో పటిష్టంగా ఉచిత ఇసుక సరఫరా

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి సెప్టెంబర్ 25:**

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గనులు భూగర్భ శాఖ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కు వివరించారు. బుధవారం సాయంత్రం విజయవాడ నందలి గనులు భూగర్భ శాఖ కార్యాలయం నుండి జిల్లాలలో అమలవుతున్న ఉచిత ఇసుక సరఫరా అంశంపై కలెక్టర్లతో గనులు భూగర్భ శాఖ రాష్ట్ర కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రస్థాయిలో తీసుకున్న నిర్ణయాలను, జిల్లాలో పాటించాల్సిన చర్యలను వివరించారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఇసుక రవాణాలో



ఇటీవల తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలు, బుకింగ్ అనంతరం ఇంకను సరఫరా కావాల్సిన ఇసుక పంపకాలు, ఫెసిలిటేషన్ కేంద్రాలలో గుర్తించిన మరియు గమనించిన కీలక సమస్యలు, ఐ వి ఆర్ ఎస్ రిపోర్టు స్టేటస్, జీఎస్టీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అదేవిధంగా జిల్లాస్థాయి ఇసుక కమిటీ మరియు రవాణాదారుల మధ్య సేవాస్థాయి ఒప్పందం అంశం, రవాణా దారుల పనితీరు యొక్క తప్పనిసరి చెల్లింపులో మినహాయింపులు, రవాణా ఖర్చులలో భాగంగా 0–10 కిమీల లోపు, 10 కిమీ పరిధిలో 20 మెట్రిక్ టన్నుల ట్రక్కులకు చెల్లించాల్సిన నిర్ధారిత రేటు, 80 కిమీల పరిధిలో టన్నుల పరిమాణం మరియు కిమీల ప్రకారం రేటు చెల్లింపు తదితరాలను వీసీలో వివరించారు. ఈ సందర్భంగా రవాణా దారుల నమోదు మరియు పోర్టల్ లో సమ్మతిని అందించిన తర్వాతనే ట్రిప్పులు కేటాయించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి . విష్ణు చరణ్, మైనింగ్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కోడుమూరులో పొలం పిలుస్తోంది



**కోడుమూరు-సూర్య వాస్తవం:** కోడుమూరు మండలంలోని వెంకటగిరి గ్రామంలో బుధవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్ రవి ప్రకాష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది కౌలుట్ల వెటర్నరీ అసిస్టెంట్ నాగమణి మరియు రైతులు పాల్గొన్నారు. రైతుల పొలాల్లోని ఉల్లి పంటను పరిశీలించారు. ఉల్లిపంట ప్రస్తుతం మంచి వర్షాలతో బాగా ఉన్నందున రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు నల్లరేగల్లో ఏదైనా తెగులు రాకుండా ఎకరాకు 500 గ్రాములు కార్బన్డిజం స్ప్రే చేసుకోవాల్సిందిగా అలాగే ప్రశంబిల్చే పురుగు ఉంటది కాబట్టి ప్రొఫినోపాస్ ఎకరానికి 250 స్ప్రే చేయవలసిందిగా అయన తెలియజేశారు. కంది పంటలో ఇప్పుడు మొదటి స్ప్రేగా వేప నూనె మరియు అస్సిపేట్ స్ప్రే చేసుకోవడం మంచిదనీ అలాగే మైక్రో ఇరిగేషన్ కి సంబంధించి బోరు బావులు ఉన్నవాళ్లు డ్రిప్పు పెట్టుకోవడానికి అవకాశం ఉంది ఆర్ బి కే లో పేరు నమోదు చేయించుకోవాలన్నారు.

# పోషన్ అభయాన్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలి

## - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం బ్యూరో-సూర్య వాస్తవం:** పోషన్ అభయాన్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పోషన్ అభయాన్ యాక్టివిటీలు చేపట్టడంపై సూపర్వైజర్లు, సిడిపిఓలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోషన్ అభయాన్ యాక్టివిటీలను ఎక్కువగా చేయాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఐదు చొప్పున రోజువారి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఇంటింటికీ వెళ్లడం, సమావేశాలు నిర్వహించడం, ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం, ర్యాలీలు నిర్వహించడం, సీమంతాలు, అన్నప్రాసనాలు, అక్షరాభ్యాసాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం చేయాలన్నారు. ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పోషణ అభియాన్ యాక్టివిటీలను చేపడుతుండగా, ప్రతి రోజు అంగన్వాడీ కార్యకర్త ఐదు కార్యక్రమాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో రోజు చేసే యాక్టివిటీలను 100 శాతం చేరుకోవాలని ఆదేశించారు. ఐసిడిఎస్ తోపాటు సంబంధిత అధికారులు కూడా ఈ యాక్టివిటీలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐసిడిఎస్ పిడి డా.బిఎన్.శ్రీదేవి, సూపర్వైజర్లు, సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకే పోస్టల్ పథకాలు




**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 25 (సూర్య వాస్తవం)** హిందూపురం టౌన్ నందు పరమేశ్వరి హాలులో తపాలా శాఖ ప్రజల వద్దకే పోస్టల్ పథకాలు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కె.ప్రకాష్ పాల్గొన్నారు మరియు అతిథులుగా శ్రీకాంత్ ఆర్టీసీ డిపో మేనేజర్,డాక్టర్ మధుసూదన పాల్గొన్నారు. చీఫ్ పోస్మాస్టర్ జనరల్ ప్రకాష్ మాట్లాడుతూ పోస్టల్ డిపార్ట్మెంట్ యొక్క సేవలను ప్రజల వద్దకు తీసుకొని పోయే కార్యక్రమాన్ని రాష్ట్రమంతా అమలు చేస్తున్నామని ప్రజలందరూ పోస్టల్ సేవలు వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు. పోస్టల్ ఎస్ పీ విజయ్ కుమార్ పోస్ట్ మాస్టర్ మార్కండేయ ఏ.ఎస్.పి కళ్యాణ్ రామ్ మల్లికార్జున పోస్టల్ ఇన్స్పెక్టర్ విమల్ కుమార్, జిలాన్ భాష, గోవర్ధన్ నాయక్, ఐ పీ పీ బీ మేనేజర్ మురళీ తపాలా సిబ్బంది ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పామిడిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం




**పామిడి-సూర్య వాస్తవం:** స్థానిక పంచాయతీ కార్యాలయం నందు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ కాజాముద్దీన్, మేస్త్రి నాగరాజు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు పారిశుధ్య పనులలో పాల్గొంటున్నప్పుడు తప్పనిసరిగా మాస్కు ధరించాలని, చేతికి బ్లౌజులు వేసుకోవాలని, ప్రభుత్వం అందించే సబ్బులతో చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని, కొబ్బరి నూనెతో చేతులకు, కాళ్లకు పగుళ్లు రాకుండా ఉండడానికి నూనె రాసుకోవాలన్నారు. కరోనా సమయంలో అత్యంత విలువైన సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి నాగరాజు, రఘు, రమణ, విజయ్, వేణు, గుండు పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇది మంచి ప్రభుత్వంపై ఇంటింటా ప్రచారం

**చిలమత్తూరు రూరల్-సూర్య వాస్తవం:** యన్ డియే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ముందుకు వెళ్తూ 100 రోజుల పాలన పూర్తీ చేసుకొన్న సందర్భాన్ని పురస్కరించుకొని ఇదిమంచి ప్రభుత్వమనే కార్యక్రమం ద్వారా వీరాపురం గ్రామ పంచాయతీలోని గ్రామాలలో బుధవారం ప్రజల దగ్గరికి వెళ్లి ప్రజలకు జరిగిన మేలును గురించి వివరించడం జరిగింది. స్థానిక శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు చిలమత్తూరు మండలం వీరాపురం గ్రామపంచాయతీ హుస్సేన్ పురం, భూపసముద్రం, దాదిరెడ్డిపల్లి తాండా గ్రామాలలో 100 రోజుల కూటమి ప్రభుత్వం పాలనలో జరిగిన మంచి కార్యక్రమాల గురించి ఇంటి ఇంటికి తిరిగి స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో వీరాపురం మాజీ సర్పంచ్ చెన్నమ్మ,మాజీ ఎంపీటీసీ లక్ష్మీ దేవమ్మ, నంజిరెడ్డి, గంగిరెడ్డి శంకరెడ్డి ఆదిరెడ్డి లక్ష్మీదేవి సచివాలయ సిబ్బంది. ప్రభుత్వ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులు తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**- బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ మూర్తి..**



**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం:** మదనపల్లె పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటించడం,నిత్యం హాజరు కావడం,ఎప్పటి పాఠాలు అప్పుడే చదవడంతోపాటు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు.అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలు నడవడికపై దృష్టి సారించి,వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడాలని సూచించారు.వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు వెంకటరమణ మాట్లాడుతూ... విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిరంతరంకృషి చేయాలని కోరారు.అనంతరం ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలు శివ పార్వతి దేవి మాట్లాడుతూ విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రతిరోజు బాధ్యతా యుతంగా మెలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్పరెడ్డి,శ్రీనివాసులు , విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీలకు కూలిరేట్లు పెంపు జీవో విడుదల చేయాలి

**- సివిల్ సప్లై పాయింట్ వద్ద నిరసన**

**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం:** సివిల్ సప్లై హమాలీలకు కూలిరేట్లు పెంపుదల చేసి,ఎరియర్స్ తో కలిసి జీవో విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల డిమాండ్ చేశారు.సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం మదనపల్లి సివిల్ సప్లై పాయింట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలిరేట్ల అగ్రిమెంట్ పెంపుదల జనవరి 01,2024 నుంచి కొత్త కూలీ రేట్లను పెంచి అమలు చేయాల్సిన సివిల్ సప్లయిస్ యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం 9 నెలల కావస్తున్నా ఎటువంటి జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.సివిల్ సప్లయిస్ యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మూడు రోజుల పాటు ఆందోళనలు చేపడతామని తెలిపారు.అన్నమయ్య జిల్లాలో ప్రతినెలా జీతాలు చెల్లించడంలో జిల్లా స్థాయి అధికారులు అలసత్వం కారణంగా మొదటి వారంలో జీతాలు అందడం లేదని ఆరోపించారు.రూట్ ఆప్టిమేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహులు, అయూబ్, విజయ్ కుమార్, వీరాంజనేయులు, మహమ్మద్ రఫీ, మస్తాన్, ముబారక్, జగదీష్, నదీమ్, దిలీప్, ఆనంద తదితరులు పాల్గొన్నారు.



# అధికార పార్టీకి ఎస్పీ ఊడిగం చేస్తారా ..

**- మత రాజకీయాలు చేస్తున్న కుట్రదారులకు ప్రజలే బుద్ధి చెప్పాలి**
**-వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు**



**అనంతపురం బ్యూరో -సూర్య వాస్తవం:**

కణేకల్లు మండలం హనకనహాల్ గ్రామంలో గ్రూపు తగాదాలతో జరిగిన ఓ ఘటనను రాజకీయ పార్టీలకు ఆపాదిస్తారా? అంటూ వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఎస్పీ స్థాయిలో ఉన్న వ్యక్తి అధికార పార్టీకి ఊడిగం చేస్తారా? అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో మత రాజకీయాలు చేస్తున్న కుట్రదారులకు ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనంత మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. " కణేకల్లు మండలం హనకనహాళ్‌లో రాముల వారి రథాన్ని కొంత మంది కాల్చడం బాధాకరం. ఈ ఘటనను అందరూ ఖండించాల్సిందే. రాష్ట్రంలో స్వార్థ రాజకీయాల కోసం కొన్ని పార్టీలు తిరుమలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్న సమయంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం. ఈ ఘటన గ్రూపు కక్షలతోనే జరిగింది. రెండేళ్ల క్రితం హనకనహాల్ గ్రామంలో అన్నదమ్ములు కలిసి రూ.20 లక్షలతో ఎవరి సహాయం లేకుండా రథాన్ని చేయించారు.

ఈ గ్రామంలో రాజకీయ పార్టీల కంటే గ్రూపులుగా ఉన్న వారే ఎక్కువ. గతంలోనూ అనేక సంఘటలు గ్రూపుల వారీగా జరిగాయి. రథం దగ్ధం జరిగాక తొలుత పోలీసులు, కలెక్టర్ విచారణ చేసి ఇది వ్యక్తిగత కక్షలతో జరిగిందని తెలియజేశారు. స్వయంగా స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కూడా గ్రామాన్ని సందర్శించి అందరితో మాట్లాడారు. ఇది రాజకీయాలకు సంబంధం లేదని బహిరంగంగా ప్రకటించారు. వ్యక్తిగత కక్ష, ఈర్ష్యతో జరిగిందని భావిస్తున్నట్లు కాలవ శ్రీనివాసులు చెప్పారు. నిష్పక్షపాతంగా విచారణ చేసి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరారు. మేం కూడా అలాగే చేస్తారని అనుకున్నాం. కానీ సీఎం చంద్రబాబు నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే దీన్ని వైసీపీకి అంటకట్టే ప్రయత్నం చేశారు. సాక్షాత్తూ ఎస్పీ జగదీష్ ప్రెస్‌మీట్ పెట్టారు. ఈ ఘటనలో సుమారు 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో వైసీపీ, టీడీపీ నాయకులు కూడా ఉన్నారు. ఈశ్వర్‌రెడ్డి, జీవానందరెడ్డి, రామకృష్ణారెడ్డి, కేశవరెడ్డి, చిన్న ఎర్రిస్వామిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, అనిల్, శివరాజ్, అనిల్ తదితరులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్పీ జగనదీష్ ప్రెస్‌మీట్ పెట్టి విచారణ జరుగుతోందని ఓ వైపు చెబుతూనే ఈశ్వర్‌రెడ్డిని అరెస్ట్ చూపిస్తూ అతడు వైసీపీ నాయకుడు అని చెప్పడం బాధాకరం. ఈశ్వర్‌రెడ్డి గత ఎన్నికల్లో అక్కడి స్థానిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా టీడీపీకి పని చేశారు. ప్రస్తుతం పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో టీడీపీ లీడర్లు ఉన్నారు. అసలు విచారణ పూర్తి కాకుండానే ఒక వ్యక్తిని పార్టీకి అంటకట్టడం ఏంది? ఎస్పీ స్థాయిలో ఇది తగదు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన వారు ఇలా వ్యాఖ్యలు చేయకూడదు. హిందూ మతాన్ని రెచ్చగొట్టాలని అధికారంలో ఉన్న నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. ఉదిక్త వాతావరణం సృష్టిస్తున్నారు.

రాష్ట్రంలో కుటిల రాజకీయాలు జరుగుతున్నాయి. తిరుమల లడ్డూ విషయంలోనూ ఈఓ, చంద్రబాబు విరుద్ధ ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో వ్యవస్థలను వారి చేతుల్లో పెట్టుకుని వాడుకుంటున్నారు. న్యాయాన్ని కాపాడాల్సిన ఎస్పీ అధికార పార్టీకి ఊడిగం చేయాలని చూస్తే ఊరుకోం. ఈశ్వర్‌రెడ్డి వైసీపీ నాయకుడా? ఒకప్పుడు ఉండవచ్చుమో? గత ఎన్నికల్లో టీడీపీకి పని చేశారు. అయినా వ్యక్తిగతంగా జరిగిన ఘటనను పార్టీకి ఆపాదించడం ఏంది? చంద్రబాబు నుంచి ఆదేశాలు రావడంతోనే ఈ రోజు ఉదయాన్నే ఎస్పీ ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడడం అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్రంలో రాజకీయంగా ఓ కుట్ర జరుగుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి వైసీపీని నిర్మూలించాలని అనుకుంటున్నాయి. జగన్ ప్రతిష్ట తగ్గించాలని చూస్తున్నారు. స్వయంగా సీఎం చంద్రబాబే తరచూ జగన్ రాజకీయాలకు అనర్హుడని అంటున్నారు. వైసీపీని రాష్ట్రంలో లేకుండా చేయాలని వ్యాఖ్యానిస్తున్నాడు. రాష్ట్రంలో ఏది జరిగినా జగన్, వైసీపీ వల్లే జరిగిందని అంటున్నారు.

నా రాజకీయ జీవితంలో ఇలాంటి వాతావరణం ఎప్పుడూ చూడలేదు. కుట్ర రాజకీయాలు చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. స్వయంగా టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్.. చంద్రబాబును పార్టీలోకి తీసుకుంటే చివరకు సీఎం పదవి కోసం మామను దించాడు. తెలుగుదేశం పార్టీలో ఎన్టీఆర్‌ను ఏకాకిగా చేశారు. ఎన్టీఆర్ కుటుంబంలో కూడా చిచ్చుపెట్టి తన వైపునకు తిప్పుకున్నాడు. చివరకు ఎన్టీఆర్‌ను దించి సీట్లో కూర్చున్నాడు. పార్టీని స్వాధీనం చేసుకున్నాడు. అదే తరహాలో ఇప్పుడు జగన్ వ్యక్తిగత ప్రతిష్ట తగ్గించి రాజకీయాల్లో లేకుండా చేయాలని చేస్తున్నారు. ఇందుకోసం బీజేపీ, జనసేన సహకారం అందిస్తున్నారు. తిరుమల ఘటనపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయించాలని కోరుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు? సిట్ ఏర్పాటు చేశారు. చంద్రబాబు ఆధీనంలోనే సిట్ పని చేస్తుంది. ప్రజలంతా గమనించాలి. ప్రజాస్వామ్యంలో కుట్రదారులకు బుద్ధి చెప్పండి. ఐఏఎస్, ఏపీఎస్‌లు వ్యవస్థలను కాపాడుకోండి. దిగజార్చుకోవద్దు" అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

**28న ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

తిరుమల పవిత్రతను, ప్రసాదం విశిష్టతను చంద్రబాబు అపవిత్రం చేశారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు ఈనెల 28వ తేదీన శనివారం జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# రథం దహనంపై లోతైన విచారణ జరగాలి

**- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**రాయదుర్గం-సూర్య వాస్తవం:**

కనేకల్లు మండలం హనకనహల్ శ్రీ రాముడి రథం దహనం కేసులో 24 గంటల్లో పోలీసులు ఒక నిందితుడిని అరెస్టు చేయడం హర్షణీయమని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గంలో బుధవారం సాయంత్రం విలేకర్లతో మాట్లాడిన ఆయన రాముని రథాన్ని ఆ గ్రామ వైసిపి నాయకుడు బోడిమల్ల ఈశ్వరరెడ్డి మరికొందరు తగులబెట్టినట్లు స్పష్టమవుతోందని తెలిపారు. పోలీసులు ప్రధాన నిందితుడిని ఒకడిని మాత్రమే పట్టుకోగలిగారని రథాన్ని దహనం చేయడం ఒక్కరితో సాధ్యమయ్యే



పనికాదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఇందులో మిగిలిన వారి పాత్రను కూడా పోలీసులు నిర్ధరించాల్సి ఉందన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా గతంలో కనేకల్లులో పనిచేసిన వివాదాస్పద హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి మంగళవారం హనకణహల్ గ్రామానికి రావడం ప్రజల్లో పలు అనుమానాలను రెకెత్తిస్తోందన్నారు. వైసిపికి అనుకూలంగా పని చేసిన సదరు హెడ్ కానిస్టేబుల్ రథం దహనం కేసులో ముద్దాయిగా భావిస్తున్న వారికి బంధువు అవుతారని అతన్ని హనకనహల్ గ్రామానికి ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు. మంగళవారం ఉదయం నుంచి హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి ఎవరెవరితో మాట్లాడారో కాల్ డేటాను విశ్లేషించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై బురద జల్లడానికి కొందరు వైసిపి నాయకులు కుట్ర పూరితంగా రాముడి రథానికి నిప్పు పెట్టినట్లు అనుమానాలున్నారు. దీని వెనుక ఎవరున్నా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపించి బాధ్యులైన వారందరినీ కఠినంగా శిక్షించాలని కాలవ శ్రీనివాసులు కోరారు.



# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**మైదుకూరు -సూర్య వాస్తవం:** పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి మైదుకూరు పట్టణము భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాద సిద్ధాంత కర్త,,అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత భారతీయ జనసంఘ్, బీజేపీ మూల పురుషుడు శ్రీపండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భముగా వారికి శతకోటి వందనములు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు నరేష్ బాబు రాయల్ ,మైదుకూరు పట్టణ అధ్యక్షుడు రామ కృష్ణ , శీను, కిషోర్ ,దేవేంద్ర, వంశీకృష్ణ బీజేపీ అభిమానులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కె జి బి వి స్కూల్‌లో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రైల్వే కోడూరు -సూర్య వాస్తవం:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలంలో కె జి బి వి స్కూల్ ను ఆకస్మికంగా రాజంపేట సబ్ కలెక్టర్ వైకోం నిధియా దేవి తనిఖీ చేశారు.
విద్యార్థునీలతో విద్యా బోధన గురించి ఏవిధంగా ఉంది అని, అలాగే అక్కడున్న పరి స్థితులను గురించి విద్యార్థులందరిని అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు మీకు అర్థం అయ్యేలా ఉందా అని అడిగి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం ను పరిశీలించి పిల్లలతోపాటు కలిసి సబ్ కలెక్టర్ వై కోం నిధియా దేవి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## సంస్మరణ సభ కరపత్రాల విడుదల

**ప్రొద్దుటూరు–సూర్య వాస్తవం:** సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ ఈనెల 27న ఉదయం 10 గంటలకు కడప ప్రెస్ క్లబ్లో జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ సీతారాం ఏచూరి 1952లో ఆయన జన్మించారని, ఆయన జీవితమంతా ప్రజాసేవకు సమాజ మార్పు కొరకు పేదల కోసం అహర్నిశలు పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఏచూరి చనిపోతూ ఆయన డెడ్ బాడీ ని కూడా ట్రైనీ డాక్టర్లకు ఉపయోగపడుతుందని మెడికల్ కాలేజీకి ఇవ్వాలని చెప్పిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన సంస్మరణ సభకు రాజకీయ నాయకులు మేధావులు ముఖ్యులుగా హాజరవుతున్నారని మరియు వామపక్ష భావాలు కలవారు సమాజం మార్పు కోరుకునేవారుఈ సంస్కరణ సభలో పాల్గొని ఆయనకు నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు విజయ్ పకీరయ్య బాలసుబ్బయ్య సిపిఎం శాఖా కార్యదర్శులు శేఖర్ శీను మహబూబాబాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుద్ర నక్షత్రం సందర్భంగా హోమాలు



**ప్రొద్దుటూరు–సూర్య వాస్తవం:** ఆరుద్ర నక్షత్రం సందర్భంగా బుధవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ప్రాతఃకాలము నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాముల బృందం పాల్గొన్నారు.

## చెకుముకి సంబరాలు విజయవంతం: జెవివి



**ప్రొద్దుటూరు–సూర్య వాస్తవం:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం జరిగిన చెకుముకి స్కూల్ స్థాయి సంబరాలు విజయవంతం అయ్యాయని జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, ప్రధాన ఉపాధ్యాయులు గుర్రప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు చెకుముకి ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. పిల్లల్లో సైన్స్ పట్ల అభిరుచి, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకతను పెంచడానికి తోడ్పడే విధంగా ఈ సంబరాలు జరుగుతాయని తెలిపారు. ప్రొద్దుటూరులో అన్ని పాఠశాలల్లో 7500 మంది విద్యార్థులు ఈ సంబరాలలో పాల్గొన్నారని తెలిపారు. పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి మండల స్థాయి పరీక్ష అక్టోబర్ 1వ తేదీన శ్రీ తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపం నందు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు చెన్నప్ప, వినోద్ కుమార్, నరసింహులు, తిరుమల దేవి, స్వర్ణలత పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి
### -ఆర్డిఓ వెంకటేశ్వర్లు

**పులివెందుల –సూర్య వాస్తవం:**

మారుతున్న వాతావరణం కనుగుణంగా చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్డిఓ వెంకటేశ్వర్లు ప్రజలకు సూచించారు. బుధవారం ఉదయం ఆయన పులివెందుల పట్టణంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఆయనతోపాటు మున్సిపల్ కమిషనర్ రాముడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నగరి గుట్ట నందు స్వచ్ఛత హి సేవ 2024,కార్యక్రమం నిర్వహించారు.పచ్చదనం పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు.స్వచ్ఛ పులివెందులకు ప్రతి ఒక్కరూ పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు.



# వందరోజులుగా ఏపీలో సంక్షేమ పాలన



**ప్రొద్దుటూరు–సూర్య వాస్తవం:**

వంద రోజులుగా మన రాష్ట్రంలో చంద్రన్న సంక్షేమ పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని 20వార్డు నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, అధికారులతో కలసి ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో మన రాష్ట్రం ఎంతో సంక్షోభానికి గురైందని, తిరిగి మన రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయకత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పలు సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకొచ్చారని, మున్ముందు మిగతా అన్ని పథకాలు అమలులోకి రానున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వంలో మన రాష్ట్రం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ పరిశీకులు ఏవీఆర్ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, పుర కమిషనరు రఘునాధరెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు తెలుగుదేశం జనసేన భాజపా పార్టీల నాయకులు కార్యకర్తలు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



## బిజేపి సభ్యత్వ నమోదు
### -జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి

**ప్రొద్దుటూరు–సూర్య వాస్తవం:**బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా స్థానిక 33, 34 వార్డుల్లో ఆర్ట్స్ కాలేజీ నాలుగు రోడ్ల కూడలి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బుధవారం జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి పాల్గొన్నారు. పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఆయన చిత్రపటానికి ఆయన నివాళులు అర్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి బూతులో 100 సభ్యత్వాలు చేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ ఆదేశించిన నేపథ్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి సి.వి.జయలక్ష్మి, పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు, మహిళా అధ్యక్షురాలు ఎన్ కుమారి, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, కో కన్వీనర్ గౌరీ, ఓబిసి మోర్చా అధ్యక్షులు చెన్నా మోహన్, బీజేవైఎం వరప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరమేశ్వరరావు, కార్యదర్శి శ్రీ శ్రీ, బిజెపి సీనియర్ నాయకులు రవి, గురు ప్రసాద్, భాను ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత
### - ఏపీజీబీ ఆర్ఎం శ్రీనివాస ప్రసాద్




**పులివెందుల –సూర్య వాస్తవం:** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన స్థానిక వైవిఎమ్ ఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం వల్ల బహుళ ప్రయోజనాలు సిద్ధిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలన్నారు. కనీసము మూడు లేదా నాలుగు సంవత్సరాల పాటు వాటిని కంటికి రెప్పలా కాపాడుకుంటే అవి వృక్షాలుగా అవతరిస్తాయన్నారు. వృక్ష సంపద పుష్కలంగా ఉంటే వర్షాలు కూడా బాగా వస్తాయని, తద్వారా వ్యవసాయ ఉత్పత్తులు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. దీనివల్ల రైతులకు కూడా బహుళ ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. అంతే కాకుండా భావితరాల వారికి పచ్చదనంతో పాటు ఆహ్లాదకర వాతావరణ అందించిన వారమవుతామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఏపీజీబీ బ్రాంచ్ కార్యాలయంలో ఇరువురు పారిశుధ్య మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట గణేష్, సీనియర్ మేనేజర్ రాజేష్ (మెయిన్ బ్రాంచి), అసిస్టెంట్ మేనేజర్లు ప్రసాద్, కిరణ్ కుమార్ (ఎస్ ఆర్ కె ), ఉమామహేశ్వరి, రోహిణి కుమారి, ఫీల్డ్ ఆఫీసర్లు కిషోర్ కుమార్ రెడ్డి, శశిధర్, క్యాషియర్లు జ్యోతి, వెంకట చలపతి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




## బ్రాహ్మణపల్లిలో 'పొలం పిలుస్తోంది'

**పులివెందుల –సూర్య వాస్తవం:**

పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలో పులివెందుల మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి ఆధ్వర్యంలో రైతు రామకృష్ణారెడ్డి పొలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు. తోటను పరిశీలించిఇందులో ముడత ఉండడం గుర్తించడం జరిగింది నివారణ కొరకు కోడి గుడ్లు పసుపు వేప నూని ద్రావణం తయారీ చేయడం జరిగింది. ఈ పొలంబడి కార్యక్రమంలోని గ్రామ రైతులందరినీ భాగస్వామ్యం చేసి పంట కాలము పూర్తి అయ్యేవరకు పంటకు వచ్చే తెగులు పురుగులు సూక్ష్మస్తుల లోపాల గుర్తించి వాటికి నివారణ కొరకు ఏమి చేయాలన్నది రైతులకు వివరించారు. పొలంబడి సమయంలో నిర్ణయం తీసుకుని యజమాన్య పద్ధతులన్నీటిని కూడా పాటించి సకాలంలో చేయటం వాటిని రైతుల అందరికీ కూడా అవగాహన వచ్చేలా తెలియజేయడం జరుగుతుంది . పొలంబడి కార్యక్రమంలో ప్రతి వారం కూడా రైతులకు కొత్త కొత్త పద్ధతులను పంటలలో మెలకువలు నేర్పించారు.ఎలాంటి పురుగు మందులు రసాయన ఎరువులు లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఘన ద్రవ జీవామృతాలు, పురుగులకు తెగులకు కషాయాలు వాడుకొని పంటలు పండించుకోవడం వలన మంచి పంటలు వస్తాయి .

## ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:**

ఖరీఫ్లో పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి,అలాగే ఈకేవైసీ చేయించుకోవాలని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి పేర్కొన్నారు. బుధవారం గంగనపల్లె, కోనంపేట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కంది పంట, వేరుశనగ పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఏ పంట సాగుచేసిన ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకొనుటకు ఉలవలు అందిస్తుందని ఉలవలు కావాలనుకున్న రైతులు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

అవసరమైన రైతులకు హార్పిలిన్ షీట్లు,పైపులు, జింక్,జిప్సం తొందరలో తెప్పిస్తామన్నారు.తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు పొందే సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. పంట పూర్తి అయిన తర్వాత భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీతో డ్రిప్పు, స్పింకర్లు కూడా పొందవచ్చు అన్నారు.అంతేకాకుండా 75 శాతం సబ్సిడీతో జొన్నలు, మొక్కజొన్నలు విత్తనాలను పశువులు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.ప్రతి రైతు భరోసా కేంద్రంలో పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రమేష్ బాబురావు,ఏఈవోలు కెరోలిన్,అనూష, విఏవోలు విహెచ్లు, ఉద్యానవన శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.



## కస్తూర్బా పాఠశాలను తనిఖీ



**నార్పల-సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన నార్పల లోనీ కస్తూరిబా పాఠశాలను మండల ప్రత్యేక అధికారి రామ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ దివాకర్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్ధులకు ప్రభుత్వం అందజేస్తున్న భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు.భోజనం, కరిస్, కూరగాయలు తదితర వాటిని పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించాలని సూచించారు అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్రప్రదేశ్ అట్ ది రేట్ ఆఫ్ 2047లోసర్వేలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ బోధన, బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దువ్వూరులో భారీ వర్షం..!

-78.8 మీ.మీ వర్షపాతం - సుగాలి తండాకు రాకపోకలకు అంతరాయం

-భూగర్భ జలాలు పెరుగుతాయని రైతుల ఆశలు -ప్రజల్లో వెల్లువిరిసిన ఆనందం



**దువ్వూరు-సూర్య వాస్తవం:** దువ్వూరు మండలంలో మంగళవారం రాత్రి భారీవర్షం కురిసింది. 78.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని రెవెన్యూ అధికారులు తెలిపారు.మండల పరిధిలోని దువ్వూరు, గుడిపాడు, బిమునిపాడు, చిన్నసింగనపల్లె, గొల్లపల్లె, చల్లబసాయపల్లె, మదిరేపల్లె, నీలాపురం, దాసరిపల్లె, రాంసాయినగర్, మూడిండ్లపల్లె, చింతకుంట, మిర్జాకాన్ పల్లె, కానగూడూరు, జిల్లెల్ల, ఏకోపల్లె, ఎంకుపల్లె, పెద్ద జొన్నవరం, ఎర్రబల్లె, మురళినగర్, గోపులాపురం, బుక్కాయపల్లె, ఇడమడక తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది.78.8 మీ. మీ వర్షపాతం నమోదైందని మండల గణాంకాధికారి ప్రమీల తెలిపారు. రైతులు చాలా రోజుల నుండి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.అటు కేసీ కెనాల్, ఇటు తెలుగు గంగ కాల్వలకు నీరు రావడంతో రైతులు పంటలు సాగు చేశారు . అయితే గుట్ట కింద ప్రాంతాలలో చాలా మంది రైతుల బోరుబావుల్లో నీళ్లు ఇప్పుడు కూడా పెరగడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత రాత్రి కురిసిన వర్షానికి బోరు బావుల్లో నీటి మట్టం పెరుగు తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం ప్రజల్లో ఆనందం వ్యక్త పరిచింది. రానున్న రోజుల్లో బాగా వర్షాలు పడుతాయని రైతులు ఆశలు పెట్టుకున్నారు. వర్షం రాకపోవడంతో ఎండలు ఎక్కువై, అధిక ఉష్ణోగ్రత ఉండడంతో ప్రజలు అల్లాడి పోయారు. మంగళవారం కురిసిన వర్షంతో మండలంలో చాలా గ్రామాల్లో చల్లని వాతావరణం ఏర్పడింది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురువడంతో పొలాల్లో నీరు నిలిచింది. అలాగే కుందూ నదికి కూడా వర్షపు నీరు భారీగా చేరింది. నదిలో జాలుగా పారుతూ ఉన్న ఫలంగా వరద నీరు పెరిగింది. మండలంలోని మంగళవారం రాత్రి11 గంటల నుంచి వాన మొదలు అయింది. అయితే కొంత పంటలకు నష్టం కాగా రైతులు ఆందోళన చెందుతుండగా, మరో వైపు వర్షం కురవడంతో వాతావరణం చల్లబడిందని ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నీలాపురం గ్రామపంచాయతీలోని తండాకు వెళ్లాలంటే తెలుగు గంగ నీరు ప్రవాహం తో పాటు రాత్రి కురిసిన వర్షానికి వంక పూర్తిగా పారుతున్నందున ఆ దారి లో వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో 86 లక్షల రూపాయలతో సుగాలి తండాకు రోడ్డు వేస్తామని అధికారులు హామీ ఇచ్చినా ఇంతవరకు రోడ్డు వేయకపోవడంతో సుగాలి తాండవాసులు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి సుగాలి తండాకు రోడ్లు వేయాలని ఆ గ్రామస్తులు కోరుకుంటున్నారు.ఏది ఏమైనా ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం కురవడంతో అటు ప్రజలు, ఇటు రైతులు ఆనందంలో మునిగి తేలుతున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా పత్తికొండలో పూజలు



**పత్తికొండ-సూర్య వాస్తవం:** బుధవారం నాడు పత్తికొండలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు, జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన, దీక్షకు మద్దతుగా, అభిషేకం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ రాజశేఖర్ మాట్లాడుతూ... కలియుగ దైవం తిరుపతి తిరుమల వెంకటేశ్వరస్వామి వారి లడ్డు అపవిత్రం అయినందున, హిందువుల యొక్క మనోభావాలను ఆటంకం కలిగి నందున ,ఘటనను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష కు మద్దతుగా పత్తికొండ నియోజకవర్గంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు వెంకటేశ్వర స్వామికి అభిషేకం పూజలు నిర్వహించడం జరిగింది, వెంకటేశ్వర స్వామి ప్రసాదం ఒక హిందువులే కాదు ముస్లింలు క్రిస్టియన్స్ ప్రతి ఒక్కరు ప్రసాదమును స్వీకరిస్తారు, ఇలాంటి ప్రసాదంలో జంతువుల యొక్క కొవ్వును ప్రసాదంలో కలిపారని తెలిసిన వెంటనే ప్రతి ఒక్కరికి మనోభావాలు దెబ్బతిన్నాయి, అయినా గాని గత పాలకులకు ఎలాంటి చిత్తశుద్ధి అనేది వాఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు చిప్పగిరి సౌజన్య మరియు ఇస్మాయిల్, వీరేష్, అనిల్, విజయ్ కుమార్,రాజు, కార్తీక్,రమణ, సుధాకర్, రవి రాముడు, వెంకటేష్, హరికృష్ణ మరియు కార్యకర్తలు ఈ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధికి
# కార్యాచరణ ప్రణాళిక తయారు చేయండి



**నార్పల సూర్య వాస్తవం: భవిష్యత్** తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలోనూ తమ గ్రామానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా మైనార్టీ శాఖ అధికారైన రామసుబ్బారెడ్డి ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు సూచించారు. మండల కేంద్రమైన నార్పల లోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో బుధవారం నిర్వహించిన స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 కార్యక్రమం గ్రామ సభ గ్రామ సర్పంచ్ సుప్రియ అధ్యక్షతన జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, ఎంపీడీఓ దివాకర్, ఏఎస్ఓ కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణాంధ్ర ప్రదేశ్ అట్ ది రేట్ అఫ్ 2047 పేరుతో క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల అభిప్రాయానికి స్వీకరించుతుందన్నారు. విద్యావంతులు,రైతులు, మహిళలు ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వామ్యమై తమ గ్రామాలకు సంబంధించిన భవిష్యత్తులో ఎలాంటి నిర్మాణం పనులు తీసుకోవలసిన చర్యలకు సలహాలు సూచనలు అందజేయాలన్నారు. ఎంపీడీఓ దివాకర్ మాట్లాడుతూ నార్పల గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు రూపొందించిన నివేదికను వెల్లడి చేయించారు. నార్పల కూతలేరుకు ఇరువైపులా మురుగునీరు కలవకుండా ప్రత్యేక కాలం ఏర్పాటు చేయడంతో పాటు ఇరువైపులా సుందరీకరణ చేపట్టాలన్నారు. నార్పల లోని వడ్డవీధి నుంచి నార్పల అంబేద్కర్ కాలనీ స్మశాన వాటిక వరకు ఉన్నటువంటి కోతలేరు ఆధునికరించడం వల్ల అనారోగ్యాల నుంచి ప్రజలు బయటపడడమే కాకుండా మురుగునీరు గ్రామ చివార్లకు తరలించినట్లు అవుతుందన్నారు. అంతేకాకుండా నార్పల లోని కూతలేరు ఉపనది అయినటువంటి కొండవంక మురుగునీరును నివారించి పూడికి తీయడానికి కురుగానిపల్లి రోడ్డు నుంచి కూతలేరు వరకు ఆధునికరించడానికి చెట్లు పెంచడానికి ప్రణాళిక రూపొందించారు. అదేవిధంగా అంబేద్కర్ కాలనీ సమీపంలోనీ ఓవర్ హెడ్ ట్యాంకు చుట్టుపక్కల పార్కుగా రూపొందించి బెంచిలి ఏర్పాటు చేయడానికి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. అదేవిధంగా నార్పలకు ముఖ్య త్రాగునీటి సమస్య పరిష్కారం కోసము సూర్య వాస్తవం పాత్రికేయులు లక్ష్మీనారాయణ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.దీనికి వారు సానుకూలంగా స్పందించి దీన్ని గ్రామ నివేదికలో ప్రతిపాదిస్తామని తెలియజేశారు. గ్రామంలో మురుగు నీటి కాల్వలోచెత్త ప్లాస్టిక్ వేయకుండా గ్రామపంచాయతీ వారు తీర్మానం చేయాలని మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి వెల్లడి చేశారు. నార్మలహిందూ స్మశాన వాటికలో సమాధులు నిర్మించుకోకుండా గ్రామపంచాయతీ వారు తీర్మానం చేయాలని మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి సర్పంచ్ సుప్రియ కు సూచించారు. అనంతరం స్వర్ణాంధ్ర ఎట్ ది రేట్ ఆఫ్ 2047 గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శోభారాణి, పంచాయతీ రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మేంద్రకుమార్, సిసి పుల్లారెడ్డి అంగన్వాడి కార్యకర్తలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# పీసీపీఎన్డీటీ యాక్ట్ పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మంజువాణి



**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 25 (సూర్య వాస్తవం)** మాతృ మరియు శిశు మరణాలను నివారించుటలో భాగంగా పీ సీ పీ ఎన్ డీ టీ చట్టము పక్కాగా అమలు పరచాలని తల్లిబిడ్డలకు అందించు సేవలలో లోపాలుండకూడదని డీ ఏం హెచ్ వో డా మంజువాణి పేర్కొన్నారు, నేడు పట్టణం లోని ఆర్ కె ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ను ఆకస్మికంగా సందర్శించి పలు విషయాలు పరిశీలించి రికార్డుల నిర్వహణలో పలు లోపాలున్నందున నర్సింగ్ హోమ్ నిర్వాహకులకు అ షోకాజ్ నోటీసు జారీ చేశారు తదుపరి సందర్శనలో నిర్వహణ లోపాలుంటే తీవ్ర చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. తదుపరి పట్టణములోని "స్నేహ దయాగ్నస్టిక్స్ ల్యాబ్ " ను సందర్శించి తగు అనుమతులు లేనందున తీవ్రంగా పరిగనిస్తు మాస్ మీడియా అధికారి బాబా ఫక్రుద్దీన్ ద్వారా ల్యాబ్ నిర్వాహకునికి షోకాజ్ నోటీసులు జారిచేస్తూ వెంటనే అనుమతి పత్రాలను పొందాలని లేనిచో తీవ్రచర్యలకు భాద్యులవతా రని తెలిపారు జిల్లాలోని ల్యాబ్ నిర్వాహకులందరు తగిన అనుమతి పత్రాలను పొందాలన్నారు. ఆర్ ఏం పీ లందరు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించాలన్నారు. పట్టణములోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యధికారులు మరియు పరిసర పీ హెచ్ సీ వైద్యధికారులతో సమావేశం నిర్వహించి గర్భవతులకు తల్లీ బిడ్డలకు అందించే సేవలలో ఎటువంటి నిర్లక్షాన్ని సహించే ప్రసక్తే లేదని అన్ని పారామెటర్స్ వందశాతం పూర్తి చేయాల్సిందేననియు మరియు స్థిరభివృద్ధి లక్ష్యాలు, ఎదుగుదల లేని పిల్లలు (స్టెంటేడ్ చిల్డ్రన్ ) హెచ్ఎంఐఎస్ పోర్టల్, ఆరోగ్య కార్యకర్తల గృహసందర్శన తదితర విషయాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యధికారిణి డా పద్మజ జిల్లా మాస్ మీడియా అధికారి బాబాఫక్రుద్దీన్ వైద్యధికారులు షిఫ సుల్తానా నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# వాహనదారులకు అవగాహన



**దువ్వూరు-సూర్య వాస్తవం:** వాహనదారులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ పెట్టకూడదని పార్కింగ్ స్థలంలో ఉంచాలని వాహనదారులకు అవగాహన కల్పించినట్లు దువ్వూరు ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులో ఎస్ ఐ వినోద్ కుమార్ తమ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, టూ వీలర్స్ వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్స్ వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని, ప్రతి ఒక్కరికి లైసెన్స్ కలిగి ఉండాలని వాహన పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని, ఆయన సూచించారు వాహనాలను రోడ్డుపైన ఉంచినట్లయితే అటువంటి వారికి జరిమానా విధించ బడునని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. చిన్న పిల్లలు వాహనాలు నడిపించో వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేయబడును తెలిపారు.

# ప్రభుత్వ వైద్యుడి నిర్లక్ష్యం..!

- గర్భసంచి ఆపరేషన్ కోసం వెళ్తే.. మూత్రనాళం తొలగించిన వైనం
- డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్



**అనంతపురం క్రైం-సూర్య వాస్తవం:**

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సిఎం చంద్రబాబు చెబుతున్న కొందరి ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుంది... అనంతపురం సర్వజన ఆసుపత్రి లో నిర్లక్ష్యం రాజ్యమేలు తుందని పలువురు విమర్శిస్తున్నరు. తాజాగా అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడి నిర్వాకం కలకలం సృష్టిస్తోంది.. గర్భసంచి ఆపరేషన్ కోసం వెళ్తే.. ఏకంగా మూత్రనాళం తొలగించాడు వైద్యుడు.. అయితే, మూత్రం రాకపోవడంతో ఓ మహిళ ప్రాణాల మీదకు వచ్చిన ఘటన అనంతపురంలో చోటు చేసుకుంది..అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ప్రైవేట్ ఆస్పత్రికి చేరిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గర్భసంచి ఆపరేషన్ కోసం వెళ్తే.. కూడేరు మండలం హంసాయపల్లికి చెందిన రాధమ్మ అనే మహిళ అనారోగ్యంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చింది.. గర్భసంచిలో సమస్య ఉందని తన ప్రైవేటు ఆసుపత్రికి వస్తే ఆపరేషన్ చేస్తానని సూచించాడు ప్రభుత్వ వైద్యుడు....దీంతో.. ఈ నెల 9వ తేదీన ఆ వైద్యుడు కు చెందిన లావణ్య ఆసుపత్రిలో రాధమ్మకు ఆపరేషన్ చేశారు.. అదేరోజు డిశ్చార్జ్ కూడా చేశారు.. అయితే, డిశ్చార్జ్ అయిన తర్వాత రెండు రోజులకు కూడా మూత్రం రాకపోవడంతో తిరిగి రమణ నాయక్ ఆసుపత్రికి వచ్చింది బాధితురాలు రాధమ్మ .. తప్పు జరిగిందని తెలుసుకుని.. అసలు విషయం చెప్పకుండా.. బాధితురాలు రాధమ్మను వేరే ఆసుపత్రికి తరలించాలని సూచించిన వైద్యుడు.. వేరే ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాక.. రెండు రోజులుగా మూత్రం రాక.. కిడ్నీ వాపుతో బాధపడుతున్న రాధమ్మకు, ఆమె కుటుంబ సభ్యులకు అసలు విషయం తెలిసింది..గర్భసంచి ఆపరేషన్ కు బదులు.. మూత్ర నాళం తొలగించారన్న విషయం బయటపడింది.. దీంతో బాధితురాలి బంధువులు లావణ్య హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగారు.. నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేసిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఇది సంక్షేమ ప్రభుత్వం

◆ పేదల ఇంట అభివృద్ధి ఫలాలు ◆ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్





**తిరుపతి -సూర్య వాస్తవం**

పేద ప్రజల ఇంట సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించి బాసట లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మరియు శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన 100 రోజుల పూర్తయిన సందర్భంగా బుధవారం ఉదయం శ్రీకాళహస్తి మండలం మేలచ్చూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మరియు సంబంధిత అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ముందుగా పోషన్ మాసోత్సవాలలో భాగంగా పోషన్ అభియాన్ కింద మహిళా శిశు సంక్షేమ శాఖ వారిచే ఏర్పాటు చేసిన స్టాల్ ను కలెక్టర్ ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించి పోషకాహార పదార్థాలను రుచి చూశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పసుపు కుంకుమ,చీర లను అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిబద్ధతతో చేపట్టాలని సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తైన నేపథ్యంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి ప్రభుత్వ పనితీరుపై ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకొని ప్రజామోదం తర్వాత ఇంటిపై ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించాలని సూచించారు. ముఖ్యమంత్రి మెగా డిఎస్సీపై తొలి సంతకం చేసి నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చారని అన్నారు. ఒకటో తేదీననే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇస్తున్న మంచి ప్రభుత్వం అని అన్నారు. మన రాష్ట్రంలో ఇస్తున్నంత పెద్ద మొత్తంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు దేశంలో ఎక్కడ కూడా ఇవ్వడం లేదని, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పలు కేటగిరీల కింద పేదలకు ప్రతి నెల ఒకటో తేదీన ఉదయాన్నే 6 గంటల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా అందించడం జరుగుతోందని, ఈ నెల ఒకటో తేదీన ఇవ్వాల్సిన పింఛన్లను ఆదివారం ఉందని ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా, పెన్షనర్లకు ఇబ్బంది కలగకుండా ఒక రోజు ముందుగానే ఆగస్ట్ 31 ననే అందించి గొప్ప మనసు కలిగిన ప్రజా పాలకుడిగా ఆదర్శంగా మన ముఖ్యమంత్రి నిలిచారని అన్నారు.

రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పెన్షన్లు పెంచారని అన్నారు. అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ ద్వారా పేదలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం నామ మాత్రపు ధరతో ఆకలి తీరుస్తున్నారు. పరిశ్రమలు రావడానికి మన జిల్లాలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఎమ్మెల్యే చొరవతో పలు పరిశ్రమలు రానున్నాయని, ఎక్కువ పరిశ్రమలు వస్తె నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, రెవెన్యూ మెరుగు పడుతుందని తెలిపారు. శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రంలో సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా దర్శనం జరిగేలా చర్యలు ఎంఎల్ఏ చేపడుతున్నారని తెలిపారు. మన జిల్లాలో పర్యాటకులు, తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులను, పర్యాటకులను మరో రెండు రోజులు బస చేసేలా వారికి జిల్లాలోని పలు పర్యాటక ప్రదేశాలు, పుణ్య క్షేత్రాలు దర్శించుకునేలా చేస్తే యువతకు ఉపాధి, ప్రభుత్వానికి రెవెన్యూ పెరుగుతుందని అన్నారు. గ్రామంలో డికేటి పట్టా, సిజేఎఫ్ఎస్ భూములకు పట్టాల ఆన్లైన్ సమస్య ఉందని ప్రజలు తెలుపగా, వాటిని సాగులో ఉన్న వారికి ఆన్లైన్ కొరకు నిబంధనల మేరకు నెల లోపు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అపాచీ పరిశ్రమ ఏర్పాటుకు సేకరించిన కొన్ని భూములకు పరిహారం అందలేదని తెలిసిందని, వాటిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు

ఈ సందర్భంగా శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు, నేతలు వచ్చి ఇది మంచి ప్రభుత్వం అని చెప్పడం కాదు సాక్షాత్తు ప్రజలే ఇది మంచి ప్రభుత్వం అని మెచ్చుకున్నారన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు విశ్వసించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీలు నోరు లేని దేవుళ్ళు అని బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చెప్పేవారని, ఈ మెలచ్చురు లోని వారికి అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రతి మండలానికి 2 కోట్లు వచ్చాయని, గ్రామాల్లో రోడ్లు ఏర్పాటుకు, ప్రతి గ్రామంలో శ్మాసన వాటికల ఏర్పాటుకు వినియోగిస్తామని అన్నారు. కలెక్టర్ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని మంచి పనితీరు ఉన్న కలెక్టర్ అని కొనియాడారు. ఈ వంద రోజుల్లో నియోజక వర్గంలోని మూడు హాస్టల్ లకు స్వంత నిధులు వినియోగించి మంచిగా చేశామని, సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తే బాగుంటుందని తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏడు పదుల వయసులో బుల్డోజర్ ఎక్కి విజయవాడ ముంపు ప్రాంతాలను వరద నీటిలో వెళ్లి బాధితులను పరామర్శించి, సాయం అందించి వారికి అండగా నిలిచారని అన్నారు. ఈ గ్రామంలోని భూముల ఆన్లైన్ అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి నెలలోపు పరిష్కరిస్తామని చెప్పడం సంతోషం అని అన్నారు. అలాగే 30 బోర్లు సేవ్ ద క్రాప్ కింద మంజూరు చేయాలని కోరారు. అన్నా క్యాంటీన్లు శ్రీకాళహస్తి పట్టణంలో రెండు అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, ప్రజలు నాణ్యతగా ఉన్నాయని సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఏర్పేడు, రేణిగుంట ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

గుడిమల్లం గుడి అభివృద్ధి, శ్రీకాళహస్తి వద్ద అభివృద్ధి పనులు చేపట్టి తిరుపతి, తిరుమల దర్శనాలతో పాటుగా వీటిని కూడా దర్శించుకునేలా ప్రతి భక్తులు, పర్యాటకులు జిల్లాలో కనీసం రెండు రోజులు ఉండి దర్శనాలు చేసుకునేలా అన్ని విధాలా అభివృద్ధి చేపడుతామని అన్నారు. గత ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో అవకతవకలకు పాల్పడ్డారు అని, శ్రీవారి తలనీలాలు అమ్మకంలో, శ్రీ వాణి టికెట్ లలో అవకతవకలు జరిగాయని, తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.

ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎక్కడ స్త్రీ ఆనందంగా ఉంటుందో ఆ ఇళ్లు, ఆ గ్రామం, ఆ ప్రాంతం, ఆ రాష్ట్రం అద్భుతంగా విరాజిల్లుతుందని నమ్మిన మన ముఖ్యమంత్రి మహిళా సాధికారత దిశగా వారి ఉన్నతికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తొందర్లో అమలు అవుతుందని, మహిళలకు వచ్చే దీపావళి నుండి 3 గ్యాస్ సిలిండర్ లను మన ముఖ్యమంత్రి అందివ్వనున్నారని అన్నారు.
ఎస్ఎస్ కెనాల్ 2.38 ఎకరాలు కు సంబంధించిన అంశాన్ని వివరించారు. స్కిట్స్ కాలేజీని జెఎన్టియు నందు కలపడానికి ప్రతిపాదించగా వెంటనే మంత్రి నారా లోకేష్ స్పందించి కమిటీ పరిశీలనకు చర్యలు తీసుకున్నారని అన్నారు. 100 రోజుల్లో చాలా మంచి పనులు చేశాం, రాబోయే రోజుల్లో మరిన్ని మంచి పనులు చేసి ప్రజల మన్ననలు పొందుతాం అని అన్నారు. మన్నవరం వద్ద సుమారు 750 ఎకరాల స్థలం ఎన్బిపిపిఎల పరిశ్రమకు ఇచ్చిన నేపథ్యంలో వినియోగంలో లేని స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. అనంతరం వ్యవసాయ అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన ముగ్గును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, సీడీపీఓ శాంతి దుర్గ, ఎంపిడిఓ రఫిక్, తాసిల్దార్ లక్ష్మి నరసింహ, డివిజన్, మండల అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





# పోలేరమ్మ కు మంత్రి సారె

**తిరుపతి - సూర్య వాస్తవం**

వెంకటగిరి పోలేరమ్మ జాతరను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 26న నిర్వహించనున్న పోలేరమ్మ జాతరలో పోలేరమ్మ అమ్మవారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సారె సమర్పించేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ని నియమించినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ జీవో 655 విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్



ఎస్. వెంకటేశ్వర్ ప్రకటనలో తెలిపారు. వెంకటగిరి పోలేరమ్మ జాతరలో వారు సెప్టెంబర్26న ఉదయం 11.00 గంటలకు పాల్గొని అత్యంత వైభవంగా పట్టు వస్త్రాలను సమర్పిస్తారు అని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# ఎన్బీపీపీఎల్ పరిశ్రమ పరిశీలన



**తిరుపతి -సూర్య వాస్తవం**

శ్రీకాళహస్తి మండలం మన్నవరం వద్ద ఎన్బిపిపిఎల్ కంపెనీని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ బుధవారం మధ్యాహ్నం సందర్శించి కంపెనీ ప్రతినిధులతో పలు అంశాలపై చర్చించారు. మన్నవరం వద్ద సుమారు 750 ఎకరాల స్థలం ఎన్టీపిసి, బిహెచ్ఈఎల్ పవర్ ప్రాజెక్ట్ లిమిటెడ్ (ఎన్బిపిపిఎల్) కు చెందిన పవర్ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమకు సుమారు 2008 సంవత్సరంలోనే కేటాయించిన నేపథ్యంలో పరిశ్రమ వినియోగంలో ఉన్న స్థలాన్ని వినియోగంలో లేని స్థలాన్ని పరిశీలించి కంపెనీ ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి

**- కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి-సూర్య వాస్తవం:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం సీతమ్మ నగర్ రోడ్డు, వెంకటరమణ లేఔట్ లోని పార్కు నందు విద్యార్థులు, మహిళలతో కలసి కమిషనర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకుని 15 రోజులపాటు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పారిశుద్ధ్య పనులు, పార్కుల్లో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం, తడి, పొడి చెత్త వేరు చేయడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యతః అందరిపైన ఉందని అన్నారు. పరిశుభ్రత అంటే ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా 26 వతేదీ గురువారం ఉదయం మూడు కిలోమీటర్ల పరుగు పందెం, వేస్ట్ టు వండర్ పోటీలు, వీధి నాటకాలు, పారిశుధ్య కార్మికులకు పి.పిఈ కిట్ల పంపిణీ, ఆరోగ్య పరీక్షల నిర్వహణ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. ఉదయం 6 గంటలకు వివేకానంద కూడలి నుండి ఎస్.వి.యూనివర్సిటీ వరకు ఈ పరుగుపందెం ఉంటుందని తెలిపారు. ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు మన వంతు బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మహేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, మెప్మా కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.



# ఏకొల్లులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**తిరుపతి-సూర్య వాస్తవం:** స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో బుధవారం దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలోని ఏకొల్లులో గల ఎంపిపి స్కూల్లో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం క్యాన్సర్ కు కారణమవుతుందన్నారు. 40 ఏళ్లు పైబడిన మహిళలందరూ మూడేళ్లకోసారి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కాగా, ఈ శిబిరంలో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ క్యాంపునకు విశేషంగా ప్రజలు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కాగా, దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలో సెప్టెంబరు 27న వేనుంబాక, సెప్టెంబరు 30న తొగరముడి పిహెచ్ సి పరిధిలోని కల్లూరులో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )